వైఎస్ఆర్-అన్నమయ్య
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
బుధవారం 12 అక్టోబర్ 2022

కొత్తపల్లి రోడ్డుకు మోక్షం ఎన్నడో..

- బురదమయంతో ఇబ్బందులు పడుతున్న గ్రామస్థులు - పట్టించుకోని అధికారులు

పెండ్లిమర్రి, అక్టోబరు 11, ప్రభాతవార్త:

మండలంలోని కొత్తపల్లె యాదవపురం గ్రామాలకు వెళ్లే రోడ్డు బురదమయంతో గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు కానీ, నాయకులు కానీ పట్టించుకున్న పాపాన పోలేదని వాపోతున్నారు. ఓట్లకేమో వస్తారు కానీ సమస్యలు పట్టించుకోవడం లేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా వర్షం వస్తే ఆ రోడ్డున రావాలంటే తీవ్ర స్థాయిలో ఇబ్బందులు పడాల్సి వస్తుందన్నారు. ఆ గ్రామాల నుంచి స్కూలు విద్యార్థులు ఆ బురదలోనే నడుచుకుంటూ రావాలంటే చాలా ఇబ్బంది పడుతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు చొరవ చూపి ఈ రహదారికి మోక్షం కల్పించాలని వేడుకుంటున్నారు.

సామాజిక మాధ్యమాల్లో మనీ రిక్వెస్టులను స్పందించవద్దు: కలెక్టర్

రాయచోటి, అక్టోబర్ 11ప్రభాతవార్త:

సామాజిక మాధ్యమాల్లో జిల్లా కలెక్టర్ పేరుతో ఫేక్ అకౌంట్ నెంబర్ల ద్వారా డబ్బులు అడుగుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందని ఇలాంటి తప్పుడు మెజేజిలకు ఎవరూ స్పందించవద్దని జిల్లా కలెక్టర్ గిరీషా పిఎస్ మంగళవారం అధికారులకు, ప్రజలకు విజ్ఞప్తి చేశారు. తాజాగా తన పేరుతో వాట్సప్/ఇన్‌స్టాగ్రామ్ ఫేక్ అకౌంట్ ద్వారా అమెజాన్ గిఫ్ట్ కూపన్, లింకులు, లేదా మెసేజ్‌ల రూపంలో డబ్బులు అడుగుతున్నట్లు కూడా తమ దృష్టికి వచ్చిందని, ఇలాంటి ఫేక్ అకౌంట్ల రిక్వెస్టులకు ఎవరూ కూడా స్పందించవద్దన్నారు. సామాజిక మాధ్యమాల్లో ఇలాంటి మెజేజీలు ఎవరికైనా వస్తే తనకు గాని లేదా జిల్లా కలెక్టర్ కార్యాలయంలో గాని తెలియజేయాలన్నారు. సైబర్ నేరాలపై జిల్లా సైబర్ పోలీసు యంత్రాంగానికి కూడా ఫిర్యాదు చేయాలన్నారు. నేరాలకు పాల్పడేవారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

రూ.15 కోట్లు చెరువు స్థలం కబ్జాకు యత్నం

రహదారి ఏర్పాటుచేసిన రియల్టర్లు

హెచ్చరిక బోర్డు వేసినా తొలగింపు

కబ్జా జరుగుతున్నా పట్టించుకోని రెవిన్యూ, నీటి పారుదల శాఖ అధికారులు

కోట్ల రూపాయలు విలువైన ప్రభుత్వ ఆస్థులపై కన్ను

అధికారుల నిర్లక్ష్యమే కబ్జాలకు యత్నాలు



చెరువు స్థలంలో కబ్జా.

బద్వేలు, అక్టోబరు 11 ప్రభాతవార్త :

చెరువులు, కుంటలతో పాటు ప్రభుత్వ ఆస్థులను కాపాడవలసిన అధికారులు వారి నిర్లక్ష్యం వల్ల కోట్ల రూపాయలు విలువ చేసే స్థలాలన్నీ కబ్జాకు గురవుతున్నా చూస్తున్నారే తప్ప ఏమీ చేయలేని పరిస్థితి. పట్టణంలో ప్రభుత్వ స్థలాలన్నీ దాదాపుగా కబ్జా చేశారు. ఇక మిగిలింది పట్టణ నడిబొడ్డున ఉన్న నాగుల చెరువు. ఈ నాగుల చెరువు ఒకప్పుడు రైతులకు ఎంతో ఉపయోగకరంగా ఉన్నప్పటికీ నేడు కబ్జాదారులకు వరంగా మారింది. చెరువు స్థలం రోడ్డు మీదికి ఉన్నప్పటికీ వాటి పక్కన రిజిష్టర్ స్థలాలు ఉండడం వలన ఇదే అదునుగా భావించిన రిజిష్టర్ స్థలాల రియల్టర్లు స్థలంపై కబ్జాకు కన్నేశారు. పోరుమామిళ్ళ బైపాస్ రోడ్డు సర్వే నెంబర్ 1168 లో 70 సెంట్లకు పైగా చెరువు లోతట్టు స్థలం ఉంది. అయితే దీని వెనుక భాగంలో రిజిష్టర్ స్థలంలో ప్లాట్లు వేసి అమ్మకాలు సాగించారు. దీనికి రహదారి అవసరమైనందున నేడు చెరువు లోతట్టు స్థలాన్ని ఆక్రమించేందుకు కన్నేశారు. దీనికి తోడు రోడ్డు పక్కనే ఉండడం వలన కొంత మంది స్థలంలో బంకులు పెట్టుకునేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు సమాచారం. 2 సెంట్లు స్థలం ఆక్రమించినా సుమారు 50 లక్షల రూపాయలు విలువ ఉంటుంది కాబట్టి అనేక మంది ఆ స్థలం పై కన్నేశారు. గతంలో చెరువు స్థలం కబ్జా పై "వార్త" లో ప్రచురితమైన నేపథ్యంలో అధికారులు హెచ్చరిక బోర్డు వేశారు. కానీ ఇప్పుడు ఆ హెచ్చరిక బోర్డును తొలగించడమేగాక రోడ్డు ఏర్పాటు చేసుకొని కబ్జా చేసే యత్నాలు ముమ్మరంగా సాగుతున్నట్లు కనపడుతుంది. బైపాస్ మెయిన్ రోడ్డులో సెంటు స్థలం రోడ్డుకు 20 లక్షల రూపాయలు విలువ కావడంతో కొంత మంది కన్నేశారు. కోట్ల రూపాయలు విలువైన ప్రభుత్వ స్థలాన్ని అప్పనంగా వదిలేయడం ఎంత వరకు సమంజసం. అయితే ఇంత జరుగుతున్నా చెరువు స్థలాన్ని కాపాడవలసిన నీటి పారుదల శాఖ అధికారుల నిర్లక్ష్యమే ప్రధాన కారణంగా కనపడుతుంది. ఇదిలా ఉంటే రెవిన్యూ సిబ్బంది కూడా తమ చేతివాటాన్ని ఉపయోగించడం వలన అక్కడ ఉన్న హెచ్చరిక బోర్డు కూడా తొలగించారు. పేదవాడు 2 సెంట్లు స్థలం ఆక్రమిస్తే దానికి లక్ష కారణాలు చూపి రెవిన్యూ సిబ్బంది, అధికారులు హెచ్చరిక బోర్డు వేసి ఆ పేదవాడికి చుక్కలు చూపించే మన అధికారులు ఇన్ని కోట్ల రూపాయలు విలువైన చెరువు స్థలం కబ్జాకు గురవుతుంటే నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరించడంపై అనేక విమర్శలు విన్పిస్తున్నాయి. రెవిన్యూ అధికారులు కూడా ఆ ప్రాంతాన్ని స్వాధీనం చేసుకోవడం గానీ, అక్కడ ఏదైనా చెరువు స్థలం అని ఆనవాళ్ళు ఉండేలా ఏర్పాటు చేయడంలో పూర్తిగా విఫలమయ్యారు. అడుగడుగునా చీమ చిటుక్కుమంటే తెలుసుకునే విఆర్వోలకు ఇంత జరుగుతున్నా తెలియదంటే నమ్మశక్యం కాదు. విఆర్వోలకు వారి పరిధిలో తెలియని అంశం అంటూ ఏమీ ఉండదు. అన్నీ తెలిసే జరుగుతుంటాయి. అధికారుల నిర్లక్ష్యానికి ఈ రోజు బద్వేలులో ఎన్నో కోట్ల రూపాయలు విలువైన ప్రభుత్వ స్థలాలన్నీ కబ్జాకు గురైన విషయం విధితమే. ఉన్న వాటినైనా కాపాడుకోవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపైన ఉంటుంది. భవిష్యత్తులో ప్రజా అవసరాలకు ఒక్క సెంటు కూడా స్థలం దొరకని పరిస్థితి నేడు ఏర్పడుతుందంటే దీనికి కారణం ప్రభుత్వ భూములను, చెరువు స్థలాలను నిలబెట్టుకోలేని పరిస్థితే ప్రధానం కారణం అని అంటున్నారు బద్వేలు వాసులు. ఇంత విలువైన స్థలాన్ని ఇప్పటికైనా అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టి కాపాడుతారా? లేక రియల్టర్లకు తలొగ్గి అప్పనంగా కట్టిబెడతారా? లేక నెమ్మదిగా కబ్జాలకు గురవుతున్నా చూస్తూ ఉంటారా అనేది అధికారులే తేల్చవలసి ఉంది.

కోట్ల రూపాయలు విలువైన చెరువు స్థలంలో రహదారి, అధికారులు ఏర్పాటు చేసిన హెచ్చరిక బోర్డు (ఫైల్ ఫోటో).

ఆడపడుచుల ఆనందమే జగనన్న లక్ష్యం

ఎమ్మెల్యే కొరముట్ల

రైల్వేకోడూరు రూరల్, అక్టోబరు 11 ప్రభాతవార్త

ఆడపడుచుల ఆనందమే ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి లక్ష్యమని రైల్వేకోడూరు శాసనసభ్యులు కొరముట్ల శ్రీనివాసులు అన్నారు. మంగళవారం మండలంలోని సూరపురాజుపల్లె ఎస్‌టి కాలనిలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పాల్గొన్న ఎమ్మెల్యే ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం అందజేస్తున్న పథకాలను గ్రామస్థుల ద్వారానే చెప్పించారు. ప్రతి ఇంటికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఏదోక రూపంలో ఆ ఇంటికి లబ్ది చేకూరేవిధంగా ఆర్థికంగా ఎంతో చేస్తున్నారని, ప్రభుత్వం అందజేస్తున్న పథకాలు ఏవిధంగా అందుతున్నాయో లేదో అన్నదానికి ప్రత్యక్షంగా అధికారుల ద్వారా అక్కడే ఉండి గడప గడపకు మనప్రభుత్వం అనే కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి ఏర్పాటు చేసి రాష్ట్రంలో ప్రభుత్వం అందజేస్తున్న పథకాలు ఏవిధంగా ఉన్నాయో అందలేనివారికి అందేవిధంగా అక్కడే అధికారులతో చర్చించి న్యాయబద్ధమైన కోర్కెలను తీర్చేవిధంగా ఈ కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి అమలు చేశారని అన్నారు. రాష్ట్రంలో ఎన్నో కోట్ల ప్రజలకు ప్రతి పథకం స్వచ్ఛందంగా మధ్యవర్తులు లేకుండా అమలు చేస్తున్న ఏకైక ప్రభుత్వం వైసిపి ప్రభుత్వం అని ఆయన అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిపై ప్రశంసల జల్లు కురిపిస్తున్నదని, ఎన్నికల్లో జగన్‌మోహన్‌రెడ్డికి తిరుగులేని మెజారిటి అందించేంతవరకు రాష్ట్ర ప్రజలు నిద్రపోరని ఆయన అన్నారు. ఇంటికి వెళ్లి ఏదైనా అడిగిన మరుక్షణమే ఇంటికి పెద్దకుమారుడిలా ఆడపడుచులకు అండగా మాకు ఇన్ని చేరాయని ముక్తకంఠంతో మహిళలు చెబుతున్నారని ఇంతటికన్నా ఆనందకరమైన ప్రభుత్వం ఇకమీదట ఉండబోదని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో అన్నమయ్య రైతు సలహా మండలి ఛైర్మన్ పంజం సుకుమార్‌రెడ్డి, వైస్ ఎంపిపి రామిరెడ్డి ధ్వజారెడ్డి, ఉపసర్పంచ్ తోట శివసాయి, కొల్లం యస్పాల్‌రెడ్డి, సర్పంచ్‌లు దొమ్మరాజు సుబ్రమణ్యంరాజు, రామకృష్ణ, క్షత్రియ సంఘం నాయకులు శివరామరాజు, పిఎసిఎస్ ఛైర్మన్ సంఘరాజు సుదర్శన్‌రాజు, మోహన్‌రాజు, శివశంకర్‌రాజు, ఎంపిడిఒ నాగార్జున, తహశిల్దారు రామ్మోహన్, ఎపిఒ కోటపాటి ఉమామహేశ్వర్‌రావు, వెలుగు రవితో పాటు ఆయా పంచాయతిలకు చెందిన గ్రామ సచివాలయ సిబ్బంది, వాలంటీర్‌లు, వైసిపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సూరపురాజుపల్లెలో గిరిజనులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

మ్యుటేషన్ గడువులోగా పరిష్కరించాలి

- కోర్టు పెండింగ్ కేసులపై ప్రత్యేక దృష్టి పెట్టండి

- సంబంధిత అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ గిరీషా పిఎస్

రాయచోటి, అక్టోబర్ 11ప్రభాతవార్త:

ఎస్సీ, ఎస్టీ కాలనీల్లో శ్మశాన స్థలానికి శుక్రవారంలోగా ప్రతిపాదనలు పంపాలని తహశీల్దార్‌లను జిల్లా కలెక్టర్ గిరీషా పిఎస్ ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లోని మినీ వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో మ్యుటేషన్, రీసర్వే, ఎస్సీ, ఎస్టీ, కాలనీల్లో శ్మశాన స్థలం కేటాయింపు, ఎపివోఎల్ సిఎంఎస్ కోర్టు కేసులు, ఈకేవైసి హౌస్ సైట్స్ తదితర అంశాలపై ఆర్డీవోలు, తహశీల్దార్‌లు, సర్వే ఏడి, మండల సర్వేయర్‌లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భూమిలేని నిజమైన పేదవాళ్లు తమ కుటుంబంలో ఎవరైనా చనిపోతే వారిని పూడ్చుకోవడానికి జాగా లేక ఇబ్బందులు పడుతున్నారని, అలాంటి వారి పట్ల మానవతా దృక్పథంతో పర్సనల్‌గా తీసుకొని ఎస్సీ, ఎస్టీ కాలనీలో శ్మశానం స్థలం కేటాయించేందుకు ప్రభుత్వ స్థల గుర్తింపు ప్రక్రియను వేగవంతం చేసి యుద్ధప్రాతిపదికన శనివారంలోగా ప్రతిపాదనలను పంపాలని తహశీల్దార్‌లను కలెక్టర్ ఆదేశించారు. పలు అంశాలపై సుదీర్ఘంగా సమీక్షించి అధికారులకు దిశా నిర్దేశించి జిల్లా కలెక్టర్ పలు సూచనలు చేశారు. ఈ సమీక్షలో జెసి తమీమ్ అన్సారియా, డిఆర్వో సత్యనారాయణ, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఏడి జయరాజ్, ఆర్‌డివోలు మురళి, కోదండరామిరెడ్డి, తహశీల్దార్లు, మండల సర్వేయర్లు తదితర అధికారులు పాల్గొన్నారు.

సామాజిక మాధ్యమాల్లో మనీ రిక్వెస్టులను స్పందించవద్దు: కలెక్టర్

కడప, అక్టోబరు 11, ప్రభాతవార్త:

సామాజిక మాధ్యమాల్లో జిల్లా కలెక్టర్ వారి పేరుతో.. ఫేక్ అకౌంట్ల ద్వారా డబ్బులు అడుగుతున్నట్లు.. తమ దృష్టికి వచ్చిందని, ఇలాంటి తప్పుడు మెసేజీలకు ఎవరూ స్పందించవద్దని జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు మంగళవారం ఒక ప్రకటన ద్వారా అధికారులకు, ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఇటీవల కోవిడ్ మృతుల కుటుంబాలకు కొందరు ఫోన్లు చేసి.. బ్యాంకు అకౌంట్, పాన్ తదితర వివరాలు అడుగుతూ కొంత అమౌంట్ ఖాతాల్లో నిల్వ ఉండాలని, మృతులకు సంబంధించి పరిహారం జమ చేస్తామని సైబర్ నేరాలకు పాల్పడిన సంఘటనలు తమ దృష్టికి వచ్చిందన్నారు. తాజాగా తన పేరుతో డిపి ఉంచుకుని ఇన్ స్టాగ్రామ్ ఫేక్ అకౌంట్ ద్వారా డబ్బులు అడుగుతున్నట్లు కూడా తమ దృష్టికి వచ్చిందని.. ఇలాంటి ఫేక్ అకౌంట్ల రిక్వెస్టులకు ఎవరూ కూడా స్పందించ వద్దని జిల్లా కలెక్టర్ అధికారులకు, ప్రజలను విజ్ఞప్తి చేసారు. సామాజిక మాధ్యమాల్లో ఇలాంటి మెసేజీలు ఎవరికైనా వస్తే.. తనకు గాని లేదా జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కానీ తెలియజేయాలని ఆయన తెలిపారు. సైబర్ నేరాలపై జిల్లా సైబర్ పోలీసు యంత్రాంగం ప్రత్యేక నిఘా ఉంచిందని నేరాలకు పాల్పడే వారిపై.. కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు..

పర్సంటేజిల మాయా... బ్రిడ్జి పనులు పోయే...

అర్ధాంతరంగా ఆగిపోయిన రైల్వే అండర్‌గ్రౌండ్ బ్రిడ్జి

రైల్వేకోడూరు, అక్టోబరు 11 ప్రభాతవార్త

రైల్వేకోడూరు మండలంలో గత కొన్ని నెలలుగా బుడుగుంటపల్లెకు వెళే రహదారి సమీపంలో అత్యంత ప్రతిష్టాత్మకమైన రైల్వే అండర్‌గ్రౌండ్ బ్రిడ్జి పనులు అర్ధాంతరంగా నిలిచిపోయినట్లు అక్కడి కొంతమంది స్థానిక విలేకరులకు సమాచారం ఇచ్చారు. దీనిపై అక్కడకు వెళ్లి సంబంధిత కార్మికులను అడుగ్గా బ్రిడ్జి పనులు నిలిచిపోయిన విషయం విధితమేనని, అయితే ఇక్కడ ఉన్న ఇనుము, ఇసుక, కంకర లాంటి సామగ్రిని రాజంపేట రైల్వే కార్యాలయం వద్దకు తరలిస్తున్నామని వారు తెలిపారు. అయితే దీనిపై సమాధానం చెప్పేందుకు అధికారులకు ఫోన్ చేసినా వివరాలు అడిగేందుకు ఫోన్లు ఎత్తకపోవడం గమనార్హం. ముఖ్యంగా రైల్వేకోడూరు ప్రజలు రైల్వేబ్రిడ్జి కోసం ఎన్నో కలలు కన్నారని, అయితే అర్ధాంతరంగా ఉన్న పని వెళ్లిపోవడంతో అంతుబట్టని విధంగా ప్రజలు దీనిపై సుధీర్ఘమైన ఆలోచనలో పడ్డారు. ముఖ్యంగా ఈ పనులు ఆగిపోవడానికి రాజకీయ నాయకులర్సంటేజిలా లేక మామూళ్లు ఇవ్వలేదనే ఆరోపణలు కూడ మండలంలో భారీగా వినవిస్తున్నాయి. ఏది ఏమైనప్పటికి బ్రిడ్జి నిర్మిస్తే దాదాపు 14 గ్రామాలకు ఎంతో సౌకర్యంగా వాహనాలు తిరిగేవని, పక్కనే ఉన్న మార్కెట్‌యార్డుకు సౌకర్యవంతమైన ఆదాయాలు లభించి ఉండేవి. ఏది ఏమైనప్పటికి లేక లేక అండర్ గ్రౌండ్ బ్రిడ్జి పూర్తి స్థాయిలో నిలిపివేయడం పల్ల రైల్వేకోడూరు ప్రజలు అయోమయంలో పడ్డారు.

జగన్ ప్రభుత్వంలో అన్ని వర్గాలకు సంక్షేమ పథకాలు

ఉపముఖ్యమంత్రి అంజాద్ బాష

కడప, అక్టోబరు 11, ప్రభాతవార్త:

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వంలో అన్ని వర్గాల ప్రజలకు దేశంలో ఎక్కడా లేనివిధంగా అనేక అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టి అమలు చేస్తోందనని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి దేశానికే ఆదర్శమని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి ఎస్.బి.అంజాద్ అన్నారు. మంగళవారం నగరంలోని 30వ డివిజన్ పరిధిలోని కార్పొరేటర్ షేక్ మహమ్మద్ షఫీ ఆధ్వర్యంలో నాగరాజు పేట -3వ సచివాలయం పరిధిలోని నాగరాజు పేట, సన్ రైస్ ఆసుపత్రి వీధి లోని పలు ప్రాంతాలలో పర్యటన 45 వ రోజున "గడప గడపకు మన ప్రభుత్వం" కార్యక్రమం రాష్ట్ర ఉపముఖ్యమంత్రి ఎస్.బి. అంజాద్ బాషాకు బాణసంచా, బజాభజంత్రీలతో ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉపముఖ్యమంత్రి.. స్థానిక కార్పొరేటర్, నాయకులు, అధికారులతో కలిసి.. ఆయా వీధుల్లో నివాసాలన్నింటినీ తిరిగారు. రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి.. ప్రభుత్వ పథకాల లబ్దిదారులతో నేరుగా మాట్లాడారు. పథకాల లబ్ది సమాచారంతో కూడిన రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి సంతకం చేసిన బుక్ లెట్‌ను అందజేశారు. కార్యక్రమంలో ప్రభుత్వ సంక్షేమ పథకాలు పొందుతున్నవారు ప్రభుత్వ పాలనపై సంతృప్తి వ్యక్తం చేయగా.. పలువురు తమ సమస్యలను అంజాద్ బాషా దృష్టికి తీసుకురాగా.. వెంటనే పరిష్కరించాలని సంబందిత అధికారులకు రెఫర్ చేశారు. రాష్ట్ర ప్రజల సంక్షమం, అభ్యున్నతే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పాలన సాగిస్తున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల కోసం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ఏవిధంగా ప్రజలకు చేరుతున్నాయని.. ఉపముఖ్యమంత్రి ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ప్రతి కుటుంబానికి సంక్షేమ ఫలాలు సంతృప్త స్థాయిలో అందడం.. జగన్ మోహన్ రెడ్డి పారదర్శక పాలనకు అద్దం పడుతోందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపముఖ్యమంత్రితో పాటు 30వ డివిజన్ కార్పొరేటర్ షేక్ మహమ్మద్ షఫీ,మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ రమణారెడ్డి, వైఎస్ ఆర్సీపి నాయకులు అప్జల్ ఖాన్, డాక్టర్ సోహెల్ అహమ్మద్, కాల్ టాక్స్ హఫీజుల్లా, తుమ్మలకుంట శివ శంకర్, వైకాపా నాయకులు, నాయకురాళ్లు, వివిధ కార్పొరేషన్ ల ఛైర్మన్ లు, డైరెక్టర్లు, ఇతర నగర కార్పొరేటర్లు,కోఆప్షన్ సభ్యులు, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

హెల్త్ యూనివర్శిటికి ఎన్‌టిఆర్ పేరు పెట్టేవరకు రిలే నిరాహారదీక్షలు చేపడుతాం

-రాయచోటి టిడిపి ఇన్‌చార్జ్ మాజీ ఎమ్మెల్యే రమేష్ కుమార్ రెడ్డి

సంబేపల్లె.అక్టోబర్ 11 ప్రభాతవార్త

ఎన్‌టిఆర్ హెల్త్ యూనివర్శిటి పేరు మార్చడం రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి కుట్ర పూరితమని రాయచోటి తేదేపా ఇన్‌చార్జ్ మాజీ ఎమ్మెల్యే రమేష్‌కుమార్ రెడ్డి తెలిపారు. మంగళవారం తహశీల్దార్ కార్యాలయం ఎదుట టీడీపి మండల శాఖ అధ్యక్షలు చిన్నరెడ్డెయ్య యాదవ్ ఆధ్వర్యంలో రిలే నిరాహారదీక్షలు చేపట్టారు. ప్రజా బాలెట్ బాక్సులు ఏర్పాటు చేసి ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టారు. 5173 మందిలో 5150 మంది ఎన్‌టిఆర్ పేరు కొనసాగించాలని ప్రజలు ఓటు ద్వారా తెలియజేశారు. రమేష్‌కుమార్ రెడ్డి తన అభిప్రాయాన్ని బ్యాలెట్ ద్వారా తొలుత ప్రారంభించారు. వైద్య విశ్వ విద్యాలయం పేరు మార్చడం జగన్ నీచమయిన కుటీల బుద్ధి బయటపడిందన్నారు. సాయంత్రం 5 గంటల వరకు రిలే దీక్షలు స్థానిక రైతులు పాల్గొన్నారు. దీక్షలో పాల్గొన్నవారికి రమేష్‌కుమార్ రెడ్డి నిమ్మరసం ఇచ్చి దీక్షను విరమింప చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్‌పిటిసి మల్లు నరసారెడ్డి, మాజీ సర్పంచ్ నాగేశ్వర్ నాయుడు, టీడీపి ప్రచారకార్యదర్శి సుబ్బరాజు యాదవ్, టీడీపి గ్రామ నాయకులు గోపినాథరెడ్డి, గుట్టపల్లె మాజీ సర్పంచ్ ప్రభాకర్ నాయుడు, వేణుగోపాల్‌నాయుడు, దుద్యాల హరినాథరెడ్డి, రాజంపేట పార్లమెంట్ ప్రధానకార్యదర్శి మట్లి శ్రీనివాసులు నాయుడు, ఐటిడిపి రెడ్డెయ్య, రాయచోటి పట్టణ అధ్యక్షులు మురికినాటి సుబ్బారెడ్డి, ఖాదర్‌హుస్సేన్, మాజీ సర్పంచ్ సిద్దారెడ్డి, కళ్యాణమండపం వెంకటరమణ, నాగార్జున నాయుడు, పలువురు టీడీపి నాయకులు పాల్గొన్నారు.



ప్రజాబ్యాలెట్‌ను ప్రారంభిస్తున్న ఆర్‌రమేష్‌కుమార్ రెడ్డి

భార్య చేతిలో భర్త దారుణ హత్య

– రోకలి బండతో భర్త తలపై మోదిన భార్య

కడప, అక్టోబరు 11, ప్రభాతవార్త:

భర్త రోజూ మద్యం సేవించి వచ్చి వేధిస్తున్నాడు.. భార్య అతని వేధింపులకు సహించలేక మంగళవారం తెల్ల వారు జామున రోకలిబండతో భర్త తలపై నాలుగు సార్లు మోది దారుణంగా హత్య చేసిం ది. ఈ సంఘటన మృతుని చెల్లెలు లక్ష్మీదేవి ఇచ్చిన ఫిర్యాదు మేరకు వివరాలిలా ఉన్నాయి. కడప నగరంలోని నకాష్ వీధిలో పోలూరి సుబ్బ నరసయ్య(45) అతని భార్య సుజాత (41), కుమార్తె మేఘ న (9)లు నివాసం ఉంటున్నారు. వెదురు బుట్టలు అల్లుకొని జీవనం సాగించేవారు. ఈ క్రమంలో సుబ్బనరసయ్య సాయంత్రం అయ్యే సరికి మద్యం సేవించి వచ్చి భార్య సుజాతను వేధించేవాడు. ఈ క్రమంలో వీరి మధ్య మన స్పర్థలు తీవ్ర స్థాయిలో నెలకొన్నాయి. 2 నెలలుగా కడప చిన్నచౌకు పోలీసు స్టేషన్ పరిధిలో శ్రీకృష్ణదేవరాయలునగర్‌లో నివాసం ఉంటున్న తన అన్న కొండయ్య ఇంటిలోనే కుమార్తెతో పాటు తలదాచు కుంటోంది. అన్న కొండయ్య తిరుపతిలోని రుయా ఆసుపత్రిలో ఫార్మాసిస్టుగా విధులు నిర్వహిస్తున్నాడు. అతను ప్రతి సోమవారం ఉదయం డ్యూటీకి వెళ్లి తిరిగి శనివారం సాయంత్రం కడపలోని ఇంటికి వస్తాడు. సోమవారం ఉదయం కొండయ్య విధులకు వెళ్లి పోయారు. ఈ నేపథ్యంలోనే సోమవారం రాత్రి మద్యం సేవించిన సుబ్బ నరసయ్య మంగళవారం తెల్లవారుజామున 2 గంటల ప్రాంతంలో తన భార్య సుజాత, కుమార్తె మేఘనలు ఉన్న శ్రీ కృష్ణదేవరాయనగర్‌లోని కొండయ్య ఇంటికి వెళ్లాడు. ఆ సమయంలో కొండయ్య భార్య, పిల్లలు, సుజాత, ఆమె కుమార్తె ఉన్నారు. మద్యం మత్తులో వెళ్లిన సుబ్బనరసయ్య సదరు ఇంటికి వెళ్లి తలుపులు తెరవాలని బలవంతం చేశాడు. తలుపు తీసిన వెంటనే కొంత సేపు భార్యాభర్తలు గొడవ పడ్డారు. భర్త సుబ్బనరసయ్య తలపై భార్య సుజాత రోకలి బండతో చితక బాదింది. రక్తమడుగులో ఉన్న సుబ్బనరసయ్యను చూసిన స్థానికులు రిమ్స్‌కు హుటాహుటిన తరలించారు. కానీ అప్పటికే మృతి చెంది నట్లు డాక్టర్లు నిర్ధారించారు. మృతదేహాన్ని సంఘటనా స్థలాన్ని చిన్నచౌకు సీఐ కె.అశోక్‌రెడ్డి, హెడ్‌కానిస్టేబుల్ రామసుబ్బారెడ్డి, సిబ్బందితో కలిసి పరిశీలించారు. ఈ ఘటనపై మృతుని చెల్లెలు లక్ష్మీ దేవి ఇచ్చిన ఫిర్యాదు మేరకు హత్య కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు. నిందితురాలిని త్వరలో అరెస్టు చేస్తామన్నారు.

భావి భారతం బాలికల చేతుల్లో ఉంది - ఏఎస్పీ ప్రేర్ణ కుమార్

ప్రొద్దుటూరు క్రైం, అక్టోబరు 11, ప్రభాతవార్త:

బాలికలే భవిష్యత్తు శక్తి భారత మాతకు మరో రూపం అని భావి భారతం బాలికల చేతుల్లో ఉందని బాలికలు లేకుంటే భవిష్యత్తు అంధకారమని ఏఎస్పీ ప్రేర్ణకుమార్ అన్నారు. ప్రొద్దుటూరు పట్టణంలోని గీతాశ్రమంలో మంగళవారం ఉదయం లోకాసమస్త మానవ హక్కుల సంఘం వారు ఘనంగా అంతర్జాతీయ బాలికల దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా ప్రొద్దుటూరు ఏఎస్పీ ప్రేర్ణకుమార్ పాల్గొన్నారు. కడప పట్టణంలో రూ.10కే వైద్యం చేస్తున్న డా.నూరి ప్యారీ, వెటర్నరీ డాక్టర్ దస్తగిరమ్మ, 3వ పట్టణ ఎస్సై కృష్ణం రాజు నాయక్‌లు పాల్గొన్నారు.ఈ సందర్భంగా నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో శారదా జూనియర్ కళాశాలకు చెందిన విద్యార్థినులు కీర్తన, రూపశ్రీ, ప్రియదర్శినిలు విజేతలుగా నిలిచారు. లోక సంస్థ మానవ హక్కుల సంఘం ఫౌండర్ అండ్ ఛైర్మన్ నరసింహులు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సభ్యులు కడప జిల్లా అధ్యక్షుడు పామిడి వీరయ్య యాదవ్, జిల్లా మహిళా విభాగ ఛైర్మన్ లక్ష్మీ ప్రసన్న, సెక్రటరీ వెంకట యాదవ్, ఏ.లక్ష్మీ భవానీ తదితరులు పాల్గొన్నారు.

అవమానించాడని తండ్రినే కడతేర్చిన తనయులు

చక్రదర్ కాలనీలో మద్యం మత్తులో దారుణం - నిందితులు అరెస్ట్

రాజంపేట అర్బన్, అక్టోబరు 11 ప్రభాతవార్త

తల్లిదండ్రులను పోషించాల్సిన తనయులు ఆ పని చేయలేదు. కొడుకులతో పాటు కోడళ్లు కూడ మామ ఆలనా పాలన చూడలేదు. అయితే తండ్రి సంపాదనను మాత్రం అనుభవిస్

డిగ్రీ పరీక్షలను తనిఖీ చేసిన వైవియు వీసీ



కడప, అక్టోబర్ 11 ప్రభాతవార్త :

యోగి వేమన విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య మునగల సూర్య కళావతి డిగ్రీ పరీక్షలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. 5 ,6 సెమిస్టర్ ల ఇన్ స్టంట్ పరీక్షలు యోగి వేమన విశ్వవిద్యాలయం కేంద్రంగా ఈనెల 10వ తేదీ ప్రారంభమయ్యాయి. జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని కళాశాలల విద్యార్థులు వై వి యు ఏపీజే అబ్దుల్ కలాం భవనంలో పరీక్షలు రాస్తున్నారు. మంగళవారం వైవీయు పరీక్షల నియంత్రణ అధికారి డా.ఎన్.ఈశ్వరరెడ్డి తో కలసి ఉపకులపతి ఆచార్య సూర్యకళావతి పరీక్ష కేంద్రానికి పరిశీలించారు. విద్యార్థులకు ఎలాంటి అసౌకర్య లేకుండా పరీక్షలు నిర్వహిస్తున్నట్లు చీఫ్ సూపరింటెండెంట్ ఆచార్య టి.శ్రీనివాస్ వీసీ దృష్టికి తెచ్చారు.604 మందికి విద్యార్థులకు గానూ 603 మంది హాజరయ్యారని తెలిపారు. పరీక్షల ఏర్పాట్ల పట్ల ఉపకులపతి సంతృప్తి వ్యక్తం చేశారు. సహాయ ప్రధాన పర్యవేక్షకులు డా.లక్ష్మి ప్రసాద్, సిబ్బంది పాల్గొన్నారు.

1వ వార్డులో గడప గడపకు మన ప్రభుత్వం

ప్రొద్దుటూరు, అక్టోబర్ 11 ప్రభాతవార్త

ప్రజా సమస్యల పరిష్కారమే గడప గడపకు కార్యక్రమం లక్ష్యమని ఎమ్మెల్యే రాచమల్లు శివ ప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు స్థానిక 11వ వార్డు ఇంఛార్జి కసిరెడ్డి మహేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమములో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన వార్డు ప్రజలతో మాట్లాడుతూ ప్రజలకు ఏమైనా సమస్యలు ఉన్నాయా అని తెలుసుకుంటూ జగనన్న ప్రవేశపెట్టిన పథకాల ద్వారా లబ్ది పొందిన ప్రజలతో మాట్లాడుతూ వార్డులో గల అంగన్వాడి సెంటర్లను పరిశీలించి పిల్లలకు గర్భవతులకు పాలు గుడ్లు పౌష్టికాహారాలు సక్రమంగా అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు అనంతరం సచివాలయం సందర్శించారు. ప్రజలు ఎటువంటి సమస్యలున్న సచివాలయ సిబ్బందిని కోరగా మీరు వెంటనే స్పందించి వారి సమస్యలు పరిష్కరించాలని సచివాలయ సిబ్బందికి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ భీముని పల్లి లక్ష్మీదేవి నాగరాజు, వైసిపి రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి, వైసీపీ సీనియర్ నాయకులు కాకర్ల నాగ శేషారెడ్డి, టౌన్ బ్యాంకు అధ్యక్షులు వెల్లాల కుమార్ రెడ్డి, ఉపాధ్యక్షులు అక్రమ్ మహమ్మద్ గౌస్, బొందిలి కార్పొరేషన్ డైరెక్టర్ లు రసపుత్ర రజని, సగర కార్పొరేషన్సీ డైరెక్టర్ ఉప్పర మురళి, బండారు సూర్యనారాయణ, కౌన్సిలర్లు భూమిరెడ్డి వంశీధర్ రెడ్డి, ఇర్ఫాన్ భాష, షేక్ కమల్ భాష, సత్యం, ఆచారి కాలనీ శివారెడ్డి, రాయపరెడ్డి , సచివాలయ సిబ్బంది వార్డ్ వాలంటీర్లు వైసిపి నాయకులు , కార్యకర్తలు వార్డు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

వైవీయు అకడమిక్ ఆఫైర్ డీన్‌గా ఆచార్య దాము

కడప, అక్టోబర్ 11 ప్రభాతవార్త :

యోగి వేమన విశ్వవిద్యాలయం అకడమిక్ అఫైర్ డీన్‌గా ఆచార్య ఎ.జి. దాము నియమితులయ్యారు. నియామకం ఉత్తర్వుల కాపిని తన చాంబరులో వైవీయు ఉపకులపతి ఆచార్య మునగల సూర్యకళావతి కులసచివులు ఆచార్య దుర్భాక విజయరాఘవ ప్రసాద్ లు ఎ.జి.దాముకు అందజేశారు. ఆచార్య దాము వైవీయు లోని రసాయన శాస్త్ర శాఖ ఆచార్యులుగా ఉన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానాచార్యులు కె.కృష్ణా రెడ్డి, ఆచార్య రఘునాథరెడ్డి, ఆర్ట్స్ విభాగం డీన్ ఆచార్య తప్పెట రామప్రసాద్ రెడ్డి, ఆచార్య కంకణాల గంగయ్య, పాలకమండలి సభ్యులు డా.వై.పి.వెంకట సుబ్బయ్య, , ఆచార్య ఎం.వి.శంకర్, డా.వసుగోవర్ధన రెడ్డి పాల్గొన్నారు.

భవిష్యత్తులో విద్యే బాలికలకు రక్షణ

అంతర్జాతీయ బాలికల దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న వక్తలు

ప్రొద్దుటూరు, అక్టోబర్ 11 ప్రభాతవార్త

బాలికలకు భవిష్యత్తులో విద్య రక్షణగా నిలుస్తుందని ప్రొద్దుటూరు అసిస్టెంట్ ఎస్పీ ప్రేరణకుమార్ ఐపీఎస్ పేర్కొన్నారు మంగళవారం స్థానిక ఎద్దుల సుబ్బమ్మ మున్సిపల్ బాలికున్నత పాఠశాలలో శ్రీ గాయత్రి సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో వికసిత ఫౌండేషన్ అధ్యక్షురాలు శూలం లక్ష్మీదేవి నిర్వహించిన అంతర్జాతీయ బాలికల దినోత్సవం వేడుకలలో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా బాలికలను ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ ఇష్టమైన ఉపాధ్యాయులు ఇష్టమైన లక్ష్యం ఇష్టమైన చదువులను అడిగి బాలికలలో ఉత్తేజాన్ని నింపారు. ఇప్పటినుండే కష్టపడి చదివి ఉన్నత విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలను అధిరోహించి సమాజంలో మంచి పేరును సంపాదించాలని ఆమెబాలికలకు సూచించారు. బాలికలకు ఈ వస్తువులనే అందుతున్నాయా లేదా అనేది ఆమె అడిగి తెలు సుకున్నారు ఐసిడిఎస్ పిడి రాణి మాట్లాడుతూ బాల్య వివాహాలను వ్యతిరేకించాలని అటువంటివి ఎక్కడైనా మీ దృష్టికి వస్తే తమకు తెలియజేసి సహకరించాలని విజ్ఞప్తి చేశారు టిటిడి మాజీ పాలకమండలి సభ్యులు చిప్పగిరి ప్రసాద్ మాట్లాడుతూ బాలికలు లేని ఇల్లు ఇల్లే కాదన్నారు ఆడబిడ్డ అందరికీ ఆదర్శమన్నారు. మగ పిల్లలతో పాటు బాలికలు కూడా అన్ని రంగాల్లో రాణిస్తుండడం శుభపరిణామం అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ గరిశపాటి లక్ష్మీదేవి అర్బన్ సిడిపిఓ హైమావతి శూలం శివప్రసాద్ ప్రధానోపాధ్యాయులు కాశీ విశ్వ ప్రసాద్ రెడ్డి, ఉపాధ్యాయులు ఐసిడిఎస్ సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

ఆలిండియా నాతియా ముషాయిరా..

కడప ఏడురోడ్లు, అక్టోబరు 11, ప్రభాతవార్త:

నగరంలోని రహ్మతుల్లా వీధిలో ఉన్న చాంద్‌పిరా గుంబజ్ దర్గా దగ్గర ఉన్న మిలాద్ ఘర్‌లో మిలాదున్నబీ కమిటీ ఆధ్వర్యంలో పవిత్రమైన మిలాదున్నబీ మాసోత్సవాలను పురస్కరించుకొని ఘనంగా ఆలిండియా నాతియా ముషాయిరా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సభాధ్యక్షునిగా కర్నూలుకు చెందిన డా.అబ్దుల్ హక్ ఉర్దూ విశ్వవిద్యాలయం, మాజీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ సయ్యద్ అబ్దుస్ సత్తార్ సాహెబ్, వ్యాక్యాతగా హైదరాబాదుకు చెందిన సర్దార్ సలీం సాహెబ్, ఇతర రాష్ట్రాల నుంచి ప్రముఖ కవులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మిలాద్ కమిటీ అధ్యక్షులు మాజీ మంత్రి ఎస్ఎండీ అహ్మదుల్లా, ఉపాధ్యక్షుడు, ప్రభుత్వ ఖ్వాజీ సయ్యద్ సిరాజుద్దీన్ బుఖారీ, సెక్రటరీ మొహమ్మద్ అలీ ఖాన్, సభ్యులు షేక్ నయీం ఉద్దీన్, పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఖాజీ జారీ చేసే సర్టిఫికెట్లు మంజూరు చేయాలి

కడప ఏడురోడ్లు, అక్టోబరు 11, ప్రభాతవార్త:

నగరంలోని ట్రంక్ రోడ్డులో ఉన్న దారుల్ ఖ్వాజా కార్యాలయంలో జిల్లా ప్రభుత్వ సర్ ఖాజీ సయ్యద్ షా మొహమ్మద్ జమలాలుల్లా బాషా సాహెబ్ మాట్లాడుతూ ప్రభుత్వ ఖ్వాజీచే జారీ చేయబడిన పెళ్లి మరియు ఇతర సర్టిఫికెట్లను ప్రతి ఆఫీసులోనూ మరియు సంబంధిత కార్యాలయాల్లో స్వీకరించాలని ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ ఖాజీ ఇచ్చే సర్టిఫికెట్లు అంగీకరించకపోతే ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తామన్నారు. ఖాజీ ఏ సర్టిఫికెట్ జారీ చేసినా దానికి సంబంధించిన ఆధారాలు ఖాజీ దగ్గరుంటాయని కావునా ఖాజీ జారీ చేసిన ప్రతి సర్టిఫికెట్‌ను సంబంధిత కార్యాలయాల్లో మంజూరు చేసి ప్రజలకు సహకరించాలని వారు తెలిపారు.

సీనియర్ జర్నలిస్ట్ మృతి తీరని లోటు

మణికుమార్,(ఫైల్ ఫోటో)

బద్వేలు రూరల్, అక్టోబరు 11 ప్రభాతవార్త :

సీనియర్ జర్నలిస్ట్ మణికుమార్ (65) మృతి పాత్రికేయ రంగానికి తీరని లోటు అని పాత్రికేయుల సంఘం నాయకులు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉదయంతో పాటు పలు పత్రికల్లో పనిచేసి పదవీ విరమణ చేశారని, కొంత కాలంగా బద్వేలు నుండి రెండు పత్రికలు నడిపా రని, ఉమ్మడి తిరుపతి, చిత్తూరు జిల్లాల జర్నలిస్ట్ యూనియన్లకు మూడు దఫాలు అధ్యక్షునిగా పనిచేసి జర్నలిస్టుల హక్కులు, సంక్షేమం కోసం పోరాడారని, సుమారు 40 సంవత్సరాల పాటు జర్నలిస్ట్ వృత్తిలో కొనసాగిన వ్యక్తి తిరిగిరాని లోకాలకు వెళ్ళడం చాలా బాధాకరమన్నారు.

15న టివిఎస్ స్పోర్ట్ వాహనం వేలం

రామాపురం, అక్టోబర్ 11ప్రభాతవార్త:

ఈనెల 15వ తేదీ ఉదయం 10 గంటలకు రామాపురం పోలీసుస్టేషన్ న ందు టివిఎస్ స్పోర్ట్ వాహనం నెంబర్ ఎంపి జిపో2జె 3845 నెంబర్ గల వాహనాన్ని వేలం వేస్తున్నట్లు ఎస్ఐ జయరాములు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ వాహనం ఫిబ్రవరి 27, 2011 నుంచి పోలీసు స్టేషన్‌లో ఉన్నందున, ఈ వాహనం కేసు నెంబర్ 17/2017.102 సిఆర్‌పిసి కేసులో ఉందని వేలంపాటలో పాల్గొనాలని ఎస్ఐ జయరాములు తెలిపారు.

ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకోండి

చిన్నమండెం, అక్టోబర్ 11ప్రభాతవార్త:

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఇంటింటికి బియ్యం పంపిణీ కార్యక్రమంలో దిగువగొట్టివీడు, చిన్నమండెంలలో ఖాళీగా ఉన్న రెండు ఉద్యోగాలకు లైసెన్స్ కలిగి విద్యార్హతలు ఉన్న అభ్యర్థులు ఈనెల 18వ తేదీ లోపల మండల అభివృద్ధి కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని ఎంపిడివో దివ్య ఒక ప్రకటనలో పేర్కొన్నారు. చిన్నమండెం మైనార్టీలకు, దిగువగొట్టివీడు వెనుకబడిన తరగతులకు కేటాయించినట్లు ఆమె తెలిపారు.

పేద ప్రజలకు భూములు పంపిణీ చేయాలి

పోరుమామిళ్ళ రూరల్, అక్టోబర్ 11ప్రభాతవార్త:

అసైన్మెంట్ కమిటి జరగకపోవడం వల్ల పేదలకు భూ పంపిణీ జరగలేదని బద్వేలు తాలుకా అంబేద్కర్ రాజ్యాధికార సమితి అధ్యక్షులు ముండ్లపాటి పిచ్చయ్య పేర్కొన్నారు. మంగళవారం పోరుమామిళ్ళ పట్టణం ఐఆర్‌సి లాడ్జిలో విలేకరుల సమావేశంలో మానవ హక్కుల సంస్థ జాతీయ కార్యదర్శి ముత్యాల ప్రసాద్, దళిత హక్కుల పోరాట సమితి జిల్లా ఉపాధ్యక్షుడు పడిగె వెంకటరమణలు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంలో జరిగిన అసైన్మెంట్ కమిటీ తప్ప నేటి వరకు పేద బడుగు, బలహీన వర్గాల వాళ్లకు భూ పంపిణీ చేయడంలో అన్యాయం జరుగుతుందన్నారు. ఇప్పటికైనా పాలక పక్షం, సంబంధిత అధికారులు వెంటనే అసైన్మెంట్ కమిటీ జరిపి పేదలకు భూ పంపిణీ చేయాలని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మానవ హక్కుల పరిరక్షణ సంస్థ జాతీయ కార్యదర్శి ముత్యాల ప్రసాద్‌రావు, దళిత హక్కుల పోరాట సమితి జిలా ఉపాధ్యక్షుడు పడిగే వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఫలాలు ప్రజలకు అందేలా చూడాలి : ఎంపిడిఓ

ఓబులవారిపల్లె, అక్టోబరు 11, ప్రభాతవార్త:

రాష్ట్ర ప్రభుత్వం పంపిణీ చేస్తున్న ప్రభుత్వ పథకాలు ప్రజలకు అందేలా చొరవ చూపాలని ఎంపీడీఓ విజయారావు అన్నారు. మంగళవారం ఎంపీడీవో కార్యాలయంలో ఆయన అధికారులతో సమావేశమై స్పందనలో వచ్చిన పలు వినతులు ప్రజా సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కార మార్గాలు చూపి అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ ఫలాలు అందాలన్నారు. గ్రామాల్లో వాలంటీర్ల ద్వారా అర్హులెవరో, అనర్హులెవరో గుర్తించి వారికి న్యాయం జరిగేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయ కార్యదర్శులు భారతి, ఈవీపీఆర్డీ కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

ప్రతిభ గల విద్యార్థులకు ప్రోత్సాహకాలు : ఆర్‌డిఓ

ఓబులవారిపల్లె, అక్టోబరు 11, ప్రభాతవార్త:

సమాజంలో ఎంతో మంది కోటీశ్వర్లు ఉంటారు. కానీ దానం చేసే గుణం కొందరికే ఉంటుందని అందరిలో ఒక్కరైనా శారదా ఫౌండేషన్ అధ్యక్షులు శంకర్ రెడ్డి ఉన్నారని, ఇలాంటి వారు సమాజానికి ఆదర్శమని ఆర్డీవో కోదండరామిరెడ్డి అభినందించారు. అనంతరం ఆయన మండల పరిధిలోని చిన్నఓరంపాడు పాఠ శాలలో నిర్వహించిన శారదా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ట్రిపుల్ ఐటీకి ఎంపికైన విద్యార్థులకు రూ.5వేలు ఆర్థిక సాయం అందించారు. ఏటా ట్రిపుల్ ఐటీ, పదో తరగతిలో ఉత్తమ మార్కులు సాధించిన 17 మందికి రూ.5వేలు చొప్పున ఆర్థిక సాయం అందించడం హర్షించదగ్గ విషయమన్నారు. ఇలాంటి మంచి సేవా కార్యక్రమాలు చేపట్టడం ద్వారా ప్రతిభ గల పేద విద్యార్థులకు ఎంతో భరోసా కలిగి ఉంటుందని, ఉన్నత చదువులు చదువుకోవడానికి ఉపయోగకరంగా ఉంటుందన్నారు. దాతలు ముందుకు వచ్చి విద్యార్థులను ఆదుకోవాలన్నారు. కార్యక్రమంలో తహసీల్దారు పీర్‌మున్నీ, ఎంఈవో పద్మజ, ప్రధానోపాధ్యాయులు అరుణ, టీవీ రమణ, రవికుమార్, ఉపాధ్యాయుల బృందం పాల్గొన్నారు.

సమాజంలో ఎంతో మంది కోటీశ్వర్లు ఉంటారు. కానీ దానం చేసే గుణం కొందరికే ఉంటుందని అందరిలో ఒక్కరైనా శారదా ఫౌండేషన్ అధ్యక్షులు శంకర్ రెడ్డి ఉన్నారని, ఇలాంటి వారు సమాజానికి ఆదర్శమని ఆర్డీవో కోదండ రామిరెడ్డి అభినందించారు. అనంతరం ఆయన మండల పరిధిలోని చిన్నఓరంపాడు పాఠ శాలలో నిర్వహించిన శారదా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ట్రిపుల్ ఐటీకి ఎంపికైన విద్యార్థులకు రూ.5వేలు ఆర్థిక సాయం అందించారు. దాతలు ముందుకు వచ్చి విద్యార్థులను ఆదుకోవాలన్నారు. కార్యక్రమంలో తహసీల్దారు పీర్‌మున్నీ, ఎంఈవో పద్మజ, ప్రధానోపాధ్యాయురాలు అరుణ, టీవీ రమణ, రవికుమార్, ఉపాధ్యాయుల బృందం పాల్గొన్నారు.

ఓబులవారిపల్లెలో ఖాకీ మార్క్

– చట్టవ్యతిరేక కార్యక్రమాలపైన లాఠీ ఝుళిపిస్తున్న ఎస్సై



ఓబులవారిపల్లె, అక్టోబరు 11, ప్రభాతవార్త:

ఓబులవారిపల్లెలో ఖాకీ మార్క్ చట్ట వ్యతిరేక కార్యక్రమాలపైన నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎస్సై శ్రీకాంత్‌రెడ్డి లాఠీ ఝుళిపిస్తున్నారు. మండలంలో అన్ని పంచాయతీల్లో తిరిగారు. పేకాట, కోడిపందేలు, నాటుసారా, ఎర్రచందనం అక్రమ రవాణా వంటి చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడే వారి వివరాలను అడిగి తెలుసుకుంటూ ప్రజ లకు చట్టాలపై అవగాహన కల్పిస్తూ ఎక్కడా చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేపడుతున్నారనే విషయాలు తెలుసుకుంటూ వాటి నిర్మూలనపై దృష్టి సారిస్తున్నారు. రైల్వేకోడూరు నియోజకవర్గంలో అతి పెద్ద 2వ మండలమైన ఓబులవారిపల్లెలో ఎస్సై రాజకీయ పార్టీలకు అతీతంగా వర్గ రహితంగా చర్యలు చేపడుతూ శ్రీకారం చుట్టారు. చట్టం పరిధిలో అందరూ సమానం అన్న నినాదానికి శ్రీకారం చుట్టారని ప్రజల నుంచి హర్షాతిరేకాలు వ్యక్తం అవుతున్నాయి. అన్ని విధాలా మండలంలో శాంతిభద్రతలకు ఇబ్బందులు కలగకుండా పోలీసుల ద్వారా ఎప్పటికప్పుడు గ్రామాల్లో పర్యటించి చర్యలు చేపడుతున్నట్లు ప్రజల నుంచి ప్రశంసలు వినిపిస్తున్నాయి.

శరవేగంగా లక్ష్మీపాళెం గుడి నిర్మాణ పనులు

బద్వేలు రూరల్, అక్టోబరు 11 ప్రభాతవార్త :

మండల పరిధిలోని అనంతరాజ పురం (లక్ష్మీపాళెం) గ్రామంలో శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి గుడి నిర్మాణ పనులు టీటీడీ వారి సహకారంతో స్థానిక దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో శరవేగంగా నిర్వ హిస్తున్నట్లు స్థానిక ప్రజలు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు మాట్లాడుతూ స్వామివారి మొదటి పాదం లక్ష్మీపాళెం గ్రామంలో ఉన్నట్లు పురాతన చరిత్ర చెబుతున్నట్లు పేర్కొన్నారు.

సచివాలయ ఉద్యోగాల పేరుతో బురిడీ..

– టీడీపీ నేత ఆమూరి బాలదాసు..

కడప వైద్య విభాగం, అక్టోబరు 11, ప్రభాతవార్త:

సచివాలయ ఉద్యోగాల పేరుతో యువతను, పార్టీకి ప్రభుత్వ సచివాలయత్వానికి బానిసలను చేస్తూ జగన్‌మోహన్ ప్రభుత్వం మనుగడ సాగిస్తోందని, ఉన్నత చదువులు చదివిన యువత పూర్తి స్థాయిలో ఉద్యోగాలు కలల్పించడంలో జగన్ వైఫల్యం చెందారని తెదేపా జిల్లా అధికార ప్రతినిధి ఆమూరి బాలదాసు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. సీఎం జగన్ అధికారంలోకి వచ్చి విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేశారన్నారు. యువతకు ఉద్యోగ అవకాశాలు లేకుండా చేసి సచివాలయ ఉద్యోగాల పేరుతో యువతను మభ్య పెట్టారని మండి పడ్డారు. సమావేశంలో తెదేపా నగర బీసీ సెల్ అధ్యక్షులు కుప్పం మల్లి కార్జున, ఉపాధ్యక్షులు షేక్‌మహ్మద్, ఆలమూరి ఈశ్వర్, సుబ్బరాయుడు పాల్గొన్నారు.

బుద్ధటౌన్‌షిప్ అక్రమాలపై చర్యలు తీసుకోవాలి

– రాయలసీమ కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర కార్యదర్శి రవిశంకర్‌రెడ్డి

కడప వైద్య విభాగం, అక్టోబరు 11, ప్రభాతవార్త:

మూలవంక బుద్ధటౌన్ షిప్ అక్రమాలపై చర్యలు తీసుకోవాలని రాయలసీమ కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర కార్యదర్శి రవి శంకర్‌రెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన చింతకొమ్మదిన్నె మండలం మూలవంక వద్ద ఉన్న బుద్ధ టౌన్‌షిప్, ఆర్‌సీపీ ప్రతినిధుల బృందంతో ఆ ప్రాంతం పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గతంలో ఈ ప్రాంతంలో 25 ఎకరాల భూమి ఆన్‌లైన్ కోసం ఒక వ్యక్తి ప్రయత్నించినా ఆన్‌లైన్ కాలేదన్నారు. కానీ ఈ ప్రభుత్వం వచ్చిన వెంటనే బఉద్ధ టౌన్ షిప్ వారు తీసుకున్న వెంటనే ఆన్‌లైన్ ఏ విధంగా అయిందో అధికారులు సమాదానం చెప్పాలని ఆయన అన్నారు. ఇలా కావడానికి ఈ ప్రభు త్వంలో ఉన్న అధికార పార్టీ ప్రజా ప్రతినిదుల హస్తం ఉందన్నారు. భూము లను రియల్ ఎస్టే వ్యాపారాలు కోసం ప్రభుత్వ భూమి, పీఓపీ, డీకేటీ భూములు పెద్దఎత్తున స్వాహా చేస్తుంటే కళ్లకు కనపడుతున్న ఏమీ తెలియనట్లు అధికారులు వ్యవహరిస్తు న్నారన్నారు. ఆర్‌అండ్‌బీ అధికారులు ఏం చేస్తున్నారో అర్థం కావడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రాయలసీమ కమ్యూనిస్టు పార్టీ నగర కార్యదర్శి షేక్ మగ్బుల్ బాషా, సి.కె.దిన్నె మండల కార్యదర్శి ప్రసాద్, నగర కార్యదర్శి వర్గ సభ్యులు లక్ష్మీదేవి, చాపల సుబ్బరాయుడు, నగర నాయకులు రవి, మునిరెడ్డి, ప్రతాప్‌రెడ్డి, లోకేష్‌రెడ్డి, గోవర్ధన్‌రావు పాల్గొన్నారు.

ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సమావేశాలు జయప్రదం చేయండి

– ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సగిలి రాజేంద్ర ప్రసాద్

కడప వైద్య విభాగం, అక్టోబరు 11, ప్రభాతవార్త:

అక్టోబరు 26, 27 తేదీల్లో కడప నగరంలో జరుగనున్న భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) రాష్ట్ర కమిటీ సమావేశాలను జయప్రదం చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సగిలి రాజేంద్రప్రసాద్ పిలుపునిచ్చారు. మంగళవారం ఉదయం స్థానిక ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యాలయంలో రాష్ట్ర కమిటీ సమావేశాల కరపత్రాలను వారు విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత విద్యార్థి ఫెడరేషన్ రాష్ట్ర కమిటీ సమావేశాలు అక్టోబరు 26, 27 తేదీల్లో నగరంలో నిర్వహించనున్నామని, వాటిని జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశాలకు రాష్ట్ర అధ్యక్షులు, కార్యదర్శులు, రాష్ట్ర వ్యాప్తంగా ముఖ్య నాయకత్వం అంతా హాజరవుతున్నారని తెలిపారు. కావునా కడప నగరంలో జరగనున్న రాష్ట్ర కమిటీ సమావేశాలను విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు గండి సునీల్‌కుమార్, నగర అధ్యక్ష, కార్యదర్శులు సురేష్ నాయక్, పవన్ కల్యాణ్, నగర నాయకులు ఉదయ్ పాల్గొన్నారు.

కొట్టాల సర్పంచ్ చిట్టిరెడ్డిని ఓదార్చిన ఎమ్మెల్యే

తంబళ్లపల్లె, అక్టోబరు 11, ప్రభాతవార్త:

తంబళ్లపల్లె మండలం కొట్టాల సర్పంచ్ సహదేవరెడ్డి (చిట్టిరెడ్డి) మాతృమూర్తి సుబ్బమ్మ గత సోమవారం మృతి చెందారు. ఈ విషయమై మంగళ వారం ఎమ్మెల్యే ద్వారకనాథ్‌రెడ్డి కొట్టాల చేరుకొని సుబ్బమ్మ చిత్రపటం ముందు శ్రద్ధాంజలి ఘటించి సర్పంచ్ సహదేవరెడ్డి కుటుంబాన్ని ఓదార్చారు. సుబ్బమ్మ ఆరోగ్య పరిస్థితి వివరాలను అడిగి తెలుసుకుని ఆవేదన చెందిన ఎమ్మెల్యే ఆమె ఆత్మకు శాంతి కలగాలని ఆకాంక్షించారు. సుబ్బమ్మ నాకు మాతృమూర్తితో సమానమని ఆమె పరలోకాలకు వెళ్లినా ప్రజలకు నిరంతరం సేవ చేసే నాయకుడిని నాకు అందించినట్లు ఆయన కొనియాడారు. ఎమ్మెల్యే వెంట మండల అభివృద్ధి కమిటీ ఛైర్మన్ నారాయణరెడ్డి, వైకాపా మండల అధ్యక్షుడు రేపన చౌడేశ్వర , ముకల చెరువు మార్కెట్ కమిటీ ఛైర్మన్ రజని సురేంద్ర, మల్లయ్య, కొండ ఛైర్మన్ కె.ఆర్.మల్‌రెడ్డి, గుండ్లపల్లి సర్పంచ్ మౌలాలి, సింగల్ విండో మాజీ డైరెక్టర్ నరేందర్‌రెడ్డి, ఎంపీటీసీలు విశ్వనాథ్, రామకృష్ణ, వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పీఆర్ కార్యాలయాన్ని ఎమ్మెల్యే ఆకస్మిక తనిఖీ

తంబళ్లపల్లె, అక్టోబరు 11, ప్రభాతవార్త:

తంబళ్లపల్లె నియోజకవర్గం కేంద్రం ద్వారక నగరలోని పంచాయతీరాజ్ శాఖ ప్రధాన కార్యాలయాన్ని మంగళవారం సాయంత్రం ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారక నాథ్‌రెడ్డి ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యాలయ రికార్డులు పరిశీలించి, నిర్వహణ, ప్రజల సమస్యల పరిష్కారంపై ఆరా తీశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారులు సమస్యల పరిష్కారంలో ముందుండాలన్నారు. ప్రజలు సమస్యలతో కార్యాలయానికి వస్తే సానుకూలంగా స్పందించి యుద్ధ ప్రాతిపదికన సమస్యలు పరిష్కారానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. అధికారులు సైతం విధిగా హాజరై గ్రామాల్లోని సమస్యలపై నిఘా పెంచి సచివాలయాల పరిధిలో పనిచేసే అధికారులు, ప్రజా ప్రతినిదులు సహకారంతో సమస్యలను గుర్తించి అక్కడి కక్కడే పరిష్కార మార్గం చూడాలన్నారు. ఆయన వెంట పంచాయతీరాజ్ శాఖాధికారులు, ప్రజా ప్రతినిదులు పాల్గొన్నారు.

వార్తకు స్పందన
మోడల్ స్కూల్ తాగునీటి సమస్య పరిష్కరించిన ఎమ్మెల్యే

తంబళ్లపల్లె, అక్టోబరు 11, ప్రభాతవార్త:

తంబళ్లపల్లె నియోజకవర్గం కేంద్రానికి సమీపంలోని మోడల్ స్కూల్ బాలికల హాస్టల్‌లో గత కొద్ది రోజులుగా తాగునీటి సమస్య ఏర్పడింది. ఈ విషయమై మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ హేమంత్ కుమార్ తంబళ్లపల్లె పరసతోపు సర్పంచులు నీలూ మైనుద్దీన్, శ్రీనివాసులు, మండల ఉపాధ్యక్షుడు కరీం, ఎంపీటీసీ సరోజమ్మల సహకారంతో తాగునీటి సమస్యను ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. సమస్యను గుర్తించిన ఎమ్మెల్యే పెద్దిరెడ్డి యుద్ధ ప్రాతిపదికన తాగునీటి బోరు ఏర్పాటుకు సహకరించ

రాజధానిపై ముఖ్యమంత్రి వైఖరి విడనాడాలి

మదనపల్లె, అక్టోబర్ 11 ప్రభాతవార్త :

రాజధానిపై పాదయాత్ర చేస్తున్న రైతులను జగన్‌మోహన్‌రెడ్డి ఉక్కుపాదంతో అనచాలని చూస్తున్నట్లు టిడిపి రాజంపేట పార్లమెంటు అధికార ప్రతినిధి ఆర్‌జె.వెంకటేష్ అన్నారు. మంగళవారం నిమ్మనపల్లె సర్కిల్‌లోని టిడిపి కార్యా లయంలో ఆయన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రజల ఆకాంక్ష మేరకు పరనిపాలన సాగించలేకపోతే ఎన్ని కల్లో తగిన గుణపాఠం తప్పదని తెలిపారు. ఎన్నికల ముందు అమరావతి రాజ దానిగా కొనసాగించాలన్న సిఎం జగన్‌మోహన్‌రెడ్డి హైకోర్టు ఉత్తర్వులను కూడా లెక్కచేయకుండా పాదయాత్ర చేపట్టిన వారిపై ఉక్కుపాదంతో అనచి వేయాలని చూడడం సిగ్గుచేటు అన్నారు. సిఎం ఒక్కరాజధాని నిర్మించే ఉద్దేశంలో లేరని విమర్శించారు. కార్యక్రమంలో మార్కెట్‌యార్డు డైరెక్టర్ నవీన్ చౌదరి, వంటి కొండ రెడ్డప్పనాయుడు, రమణ, చలపతి పాల్గొన్నారు.

ఆర్టీసి డిపో ఎదుట గేట్ సమావేశం

మదనపల్లె, అక్టోబర్ 11 ప్రభాతవార్త :

మదనపల్లె ఆర్టీసి డిపో ఎదుట గేట్ సమావేశం డిపో మేనేజర్ ఆధ్వర్యంలో జరిగింది. అత్యధిక ఆదాయం రూ.20.76లక్షలు, ఈపికే 47.92, ఓఆర్ 73, కెఎంపిల్ 5.34 అన్నమయ్య రీజియన్‌లో మొదటిస్థానంలో నిలిచినందుకు ప్రతి ఒక్క సిబ్బందిని అభినందించారు. కెఎపిఎల్ 5.50, ఈపికే 40.00 తీసుకురావాలని తెలిపారు. ఎటువంటి ప్రమాదాలు లేకుండా చూడాలని గుర్తు చేశారు. ట్రాఫిక్, గ్యారేజ్ అందరూ కలసికట్టుగా డిపోను అభివృద్ధిబాటలో నడపాలని కోరారు.

ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

గడప గడపలో ఎమ్మెల్యే నవాజ్‌బాషా

మదనపల్లె, అక్టోబర్ 11 ప్రభాతవార్త :

ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం పెద్దపీట వేసిందని ఎమ్మెల్యే నవాజ్ బాషా తెలిపారు. మంగళవారం పట్టణం లోని నాల్గవ వార్డు రామారావుకాలనీలో ఎమ్మెల్యే గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా వార్డులో సమస్యలను ప్రజలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. వీటి పరిష్కారానికి తక్షణం చర్యలు తీసుకొంటానని హామీ ఇచ్చారు. ప్రభుత్వ పథకాలు పొందుతున్న వారి ఇళ్ళవద్దకు వెళ్లి పలకరించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా ముఖ్యమంత్రి వైఎస్.జగన్ మోహన్‌రెడ్డి నవరత్న పథకాల పేరుతో పేదల సంక్షేమం కోసం అమలు చేస్తున్నారన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్‌పర్సన్ మనూజారెడ్డి, వైస్‌ఛైర్మెన్ జింకా వెంకటా చలపతి, కౌన్సిలర్లు పి.రమీజా, భానుప్రకాష్, ఎస్‌వి.రమణ, మేస్త్రీ శ్రీనివాసులు, పాల్ చంద్రశేఖర్, నాయకులు ఫర్జానారఫి, రహీం, ఎస్ఎ.కరీముల్లా పాల్గొన్నారు.

పీలేరులో అంతర్జాతీయ బాలికల దినోత్సవం

పీలేరు, అక్టోబర్ 11 ప్రభాతవార్త :

పీలేరు మండలంలోని స్థానిక గ్రామ పంచాయతీ జడ్పిహైస్కూల్‌లో మంగళవారం అంతర్జాతీయ బాలికల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్య క్రమానికి ముఖ్య అతిధిగా ఐసిడిఎస్ సూపర్ వైజర్ స్వరూప, మహిళా పోలీసు కవితలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాలికలు హక్కుల, రక్షణ, విద్య, వైద్య, న్యాయపరమైన అంశాలపై అవగాహన కల్పించారు. బాల్య వివాహాలు ప్రోత్సహించరాదని తెలిపారు. బాల్యవివాహాలు జరుగుతుంటే 1098కు ఫోన్‌చేసి విషయాన్ని తెలపగలరని తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయిని చంద్రనాగమణి, ఉపాధ్యాయులు ఖాన్, సత్యనారాయణ, అంగన్ వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు శిక్షణా కార్యక్రమం

పీలేరు, అక్టోబర్ 11 ప్రభాతవార్త :

పీలేరులో ఉన్నత పాఠశాలల్లోని ఉపాధ్యాయులకు రెండురోజులుగా శిక్షణా కార్యక్రమాలు ఎంఈఓ బాలాజి నాయక్, కోర్స్ డైరెక్టర్ ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు, కలికిరి ఎంఈఓ రంగనాథ్‌రెడ్డి పర్యవేక్షణలో పీలేరు ఉన్నత పాఠశాలలో మంగళవారం జరిగాయి. ఈ శిక్షణ కార్యక్రమంలో ఉపాధ్యాయులతో రీసోర్స్‌పర్సన్స్ మాట్లాడుతూ విద్యార్థులతో పారిశ్రామిక వ్యవస్థాపనలో జీవన నైపుణ్యాలను విద్యార్థులకు అవగాహన కల్పించుటకు వారి జీవన సామర్థ్యాన్ని పెంపొందుటకు ఉపయోగపడుతుందన్నారు. 21వ శతాబ్దంలో అక్షరాస్యత నైపుణ్యాలను నేర్పించడమే ప్రతి అంశంను సృజనాత్మక పరిశీలన చేయడంలో ప్రాజెక్టు నైపు ణ్యాన్ని తెలియజేయడం కోసం ఉపాధ్యాయులు వారిని తీరిదిద్దాలని తెలిపారు. రిసోర్స్‌పర్సన్స్‌గా ఎస్.ముషార్‌వల్లీ, నాగేశ్వర్‌రావు, రామూర్తి వ్యవహరించారు. కార్యక్రమంలో ఐదు మండలాలకు చెందిన ప్రభుత్వ యాజమాన్య ఉన్నత పాఠశాలల ఉపాధ్యాయులు, సిఆర్‌పిలు మురళీధర్ రాజు, నాగరాజు, అశోక్, మాధవిలు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

కలికిరి, అక్టోబర్ 11 ప్రభాతవార్త :

కలికిరి-కలకడ రోడ్డు మార్గంలో మంగళవారం జరిగిన ప్రమాదంలో మేడికుర్తి పంచాయితీ కోగొట్టు గొల్లపల్లెకు చెందిన గంగురాజు(47) మృతి చెందినట్లు ఏఎస్ఐ మధుసూచనాచారి తెలిపారు. వివరాలిలా వున్నాయి. రాయచోటి నుంచి కలికిరి వైపు వెలుతున్న టిప్పర్‌ను గొల్లపల్లెకు చెందిన గంగరాజు కలికిరివైపు నుంచి కలకడ వైపు ద్విచక్రవాహనంలో వెలుతూ టిప్పర్‌ను ఢీ కొన్నాడు. దీంతో గంగరాజుకు తీవ్ర రక్తగాయాలుఅయ్యాయి. టిప్పర్ డ్రైవర్ లోకేశ్వరన్ గంగరాజు బంధువులకు సమాచారం ఇచ్చి గంగరాజుకు మెరుగైన చికిత్సకు పీలేరుకు తరలిస్తుండగా మృతి చెందాడు. దీంతో సంఘటనా స్థలాన్ని పోలీసులు సందర్శించి కేసు దర్యాప్తు చేస్తున్నారు. మృతునికి బార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు.

ఘనంగా బాలికల దినోత్సవం

కలికిరి, అక్టోబర్ 11 ప్రభాతవార్త :

అన్నమయ్య జిల్లా దేవపట్ల గ్రామంలో ఉన్న బాలయోగి గురుకుల బాలికల పాఠశాలలో మంగళవారం డిపిఎంఓ డాక్టర్ లోకవర్ధన్ జిల్లా ఆర్‌బిఎస్‌కె ప్రోగ్రామ్ అధికారి డాక్టర్ శేషగిరిల ఆధ్వర్యంలో బాలికల దినోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమాన్ని డిపిఎంఓ లోకవర్ధన్ ప్రారంభించారు. అనంతరం లోకవర్ధన్ మాట్లాడుతూ బాలికలను ఆదుకునేందుకు ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి స్వేచ్ఛ కార్యక్రమాన్ని కొత్తగా ప్రారంభించినట్లు ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో వైద్యాధికారి రాధ, హెల్త్ ఎడ్యుకేటర్ మహమ్మద్‌రఫిలు పాల్గొన్నారు.

ట్రాన్స్‌కో సబ్‌స్టేషన్‌లో ఆయుధపూజ

కురబలకోట, అక్టోబర్ 11 ప్రభాతవార్త:

మండలంలోని ట్రాన్స్‌కో సబ్‌స్టేషన్‌లలో మంగళవారం ఆయుదపూజ నిర్వహించారు. దసరాను పురస్కరించుకొని ట్రాన్స్‌కో సిబ్బంది అంగళ్ళు వద్ద ఉన్న సబ్‌స్టేషన్, ముదివేడు,పెద్దపల్లె, కంటేవారిపల్లె, సబ్‌స్టేషన్‌లలో ఆయుదపూజలు నిర్వహించారు. అనంతరం విందు కార్యాక్రమాలను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మండల ట్రాన్స్‌కో ఏఈ వెంకటరత్నం, లైన్ ఇన్స్‌పెక్టర్లు మహేష్, వెంకటరెడ్డి, లైన్‌మెన్‌లు శేషాద్రి నాగరాజు, శేషు తదితరులు పాల్గొన్నారు.

రుణాలను సకాలంలో చెల్లించాలి : ఏపిఎం

కలికిరి, అక్టోబర్ 11 ప్రభాతవార్త :

మహిళలను ఆదుకునేందుకు ప్రభుత్వం బ్యాంకుల ద్వారా అందజేస్తున్న రుణాలతో ఆర్థికంగా అభివృద్ధి చెంది తీసుకొన్న రుణలను సకాలంలో చెల్లించాలని వెలుగు ఏపిఎం దేవసేన అన్నారు. మంగళవారం మర్రికుంటపల్లె పంచాయతీ లోని గజ్జెలవాండ్లపల్లెలో జరిగిన వీఓ సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతినెల గ్రూపుసభ్యులు సమావేశాలు నిర్వహించుకోవాలన్నారు. తీసుకొన్న రుణాలను ప్రభుత్వం అందిచే రుణాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదగాలన్నారు. సమావేశంలో సిసి ఆంజినేయులు, సంఘమిత్ర సభ్యులు పాల్గొన్నారు.

ప్రతి విద్యార్థి మంచి ఆహారపు అలవాట్లు కలిగి ఉండాలి

కురబలకోట, అక్టోబర్ 11 ప్రభాతవార్త:

ప్రతి విద్యార్థి మంచి ఆహారపు అల వాట్లు కలిగి ఉండాలని ప్రకృతి వనం ప్రసాద్ అన్నారు. మంగళవారం మిట్స్ కళాశాలలో ఇంజనీరింగ్ మొదటి సంవత్సరం విద్యార్థులకు గోబ్యాక్‌తో నేచర్‌తో అవగాహన సదస్సు నిర్వహిం చారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మన పరిసరాల చుట్టూ ఏం జరుగుతోందన్న దానిపై దృష్టి సారించాలన్నారు. రోజూ వ్యాయామం చాలా ముఖ్యమని ఒత్తిడికి గురికాకుండా ఉండటానికి ఇది దోహద పడుతుందని తెలిపారు. చిరుధాన్యాలతో కూడిన ఆహారం ప్రతి ఒక్కరికి ఎంతో ఆరోగ్యకరమన్నారు. మనం చదివే విద్య ఇతరులకు ఉపయోగపడేలా ఉండా లన్నారు. కార్యక్రమంలో విద్యార్థులుపాల్గొన్నారు.

ఆడపిల్లలపై వివక్షతను రూపుమాపాలి

కురబలకోట, అక్టోబర్ 11 ప్రభాతవార్త:

ఆడపిల్లలపై వివక్షతను నిర్మూలించేం దుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మిట్స్ కళాశాల ఇంటర్‌నేషనల్ సీనియర్ మేనేజర్ విజయలక్ష్మి అన్నారు. మంగళవారం మిట్స్ కళాశాలలో అంతర్జాతీయ బాలికల దినోత్సవాన్ని నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా ఆడబిడ్డలపై వివక్షతను హింసను, బాల్యవివాహాలపై కలిగే అనర్థాల గురించి అవగాహన కల్పిచేందుకు ఈ దినోత్సవం జరుగుతుం దన్నా రు. బాలికలు తమ లక్ష్యాన్ని చేరుకోవడానికి వారి ముందున్న సవాళ్ళపై దృష్టి సారించాలన్నారు. ఈ కార్య క్రమంలో కళాశాల ఎన్ఎస్ఎస్‌కోఆర్డినేటర్ రాజేష్, విద్యార్థులు పాల్గొన్నారు.

పారదర్శకంగా ఇండ్లపట్టాలు పంపిణీ

కురబలకోట, అక్టోబర్ 11 ప్రభాతవార్త:

అర్హులైన నిరుపేదలకు పారదర్శకం గా ఇండ్లపట్టాలు పంపిణీ చేసినట్లు ఎంపిపి దస్తగిరిసాబ్, మండల ప్రత్యేక ఆహ్వానితులు బైసాని చంద్రశేఖర్‌రెడ్డి అన్నారు. మంగళవారం కంటేవారిపల్లె వద్ద జగనన్న లేవుట్లలో 90రోజుల్లో ఇంటిపట్టాలు మంజూరైన లబ్దిదారులకు లాటరీ పద్ధతిలో పాట్లను కేటాయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇంటిపట్టాలు మంజూరైన వారు వెంటనే నిర్మాణ పనులు చేపట్టాలని కోరారు. ప్రభుత్వం ఒక్కో ఇంటికి రూ.1.80లక్షలు మంజూరు చేస్తుందన్నారు. ఇందులో సిమెంటు 100బస్తాలు, కమ్మి 200కిలోలు, ద్వారబందనాలు, కిటికీలు, డోర్లు, సరఫరాచేస్తోందని హౌసింగ్ ఏఈ వెంకటరెడ్డి తెలిపారు. 150మందికి ఈ విడతలో ఇంటిపట్టాలను పంపిణీ చేశామని తహశీల్దార్ భీమేశ్వర్‌రావు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు సుజాత, నాగరత్న, ఆర్‌కె.క్రిష్ణారెడ్డి, కోఆప్షన్ మెంబర్ ఎహసానుల్లా, విఆర్‌ఓలు శ్రీనివాసులరెడ్డి, సురేంద్రరెడ్డి పాల్గొన్నారు.

ప్రజలకు అవసరమైన పనులు గుర్తించాలి

దువ్వూరు, అక్టోబరు 11, ప్రభాతవార్త:

మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో గ్రామాల్లో ప్రజలకు అవసరమైన పనులను గుర్తించాలని దువ్వూరు సర్పంచ్ చెంద్రాయుడు అన్నారు. మంగళవారం పంచాయతీ కార్యాలయంలో ఉపాధి ప్రణాళిక, పనుల గుర్తింపు సంబంధించి 2023-24 సంవత్సరానికి చేపట్టాల్సిన పనులపై గ్రామ సభ నిర్వహించారు. ఈ సభలో సర్పంచి మాట్లాడుతూ ప్రజలకు, రైతులకు అవరమైన పనులు గుర్తించాలన్నారు. ఉపాధి హామీ పథకం ద్వారా వేల మంది ప్రజలకు ఉపయోగపడుతుందన్నారు. గ్రామాల్లో మౌలిక వసతుల అభివృద్ధికి కూడా ఉపాధి హామీ మంచి ప్రయోజనకారిగా ఉందన్నారు. అందువల్ల దువ్వూరులో చేపట్టాల్సిన పనుల గురించి చర్చించారు. ఈ కార్యక్రమంలో ఏపీవో రామచంద్రారెడ్డి, పంచాయతీ కార్యదర్శి ప్రసాద్‌రెడ్డి, వాలంటీర్లు, ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

విద్యుత్తు ట్రూప్ అప్ ఛార్జీలు రద్దు చేయాలి : సిపిఎం

ఏడురోడ్లు, అక్టోబరు 11, ప్రభాతవార్త:

రాష్ట్రంలో విద్యుత్తు పంపిణీ సంస్థల ట్రూఅప్ ఛార్జీల పేరుతో ప్రజల మీద రుద్దిన భారాలను రద్దు చేయాలని సీపీఎం నగర కార్యదర్శి రామమోహన్ డిమాండ్ చేశారు. మంగళవారం కడప నగరంలో ఉన్న సీపీఎం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. విద్యుత్తు పంపిణీ సంస్థలు గతంలో నిలిపివేసిన భారాన్ని తిరిగి పునరుద్దరించి బిల్లులలో చేర్చారన్నారు. ఇప్పటికే అన్ని రకాల పెరిగిన ధరలతో సతమతమవుతున్న సామాన్యుడి మీద ట్రూప్ అప్ ఛార్జీల భారం గోరుచుట్టు మీద రోకటిపోటని విమర్శించారు. ఇప్పటికైనా ట్రూప్ ఛార్జీలు వసూలు చేయడం మానుకోవాలని డిమాండ్ చేశారు. లేదంటే ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సీపీఎం నగర కార్యదర్శి వర్గ సభ్యులు చంద్రారెడ్డి, నగర కమిటీ సభ్యులు డీఎం ఓబులేసు, జమీల, షాకీర్ పాల్గొన్నారు.

బాలల బంగారు భవితను తీర్చిదిద్దే బాధ్యత ప్రతి ఒక్కరూ తీసుకోవాలి

- జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్

కడప క్రైం, అక్టోబరు 11, ప్రభాతవార్త:

జిల్లా వ్యాప్తంగా ఆపరేషన్ ముస్కాన్‌లో భాగంగా వీధి బాలలు, బాల కార్మికులను గుర్తించి వారి తల్లిదండ్రులకు కౌన్సెలింగ్ నిర్వహించి అప్పగిస్తున్నట్లు జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ తెలిపారు. మంగళవారం మైదుకూరు అర్బన్, రూరల్ పరిధిలో ఆపరేషన్ ముస్కాన్‌లో భాగంగా పోలీసులు విముక్తి కల్పించిన 13 మంది చిన్నారులను జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ వారి తల్లిదండ్రులకు కౌన్సెలింగ్ నిర్వహించి పిల్లలకు మిఠా యిలు అందజేశారు. పిల్లల చదువుకు కావాల్సిన పుస్తకాలు, పెన్నులు, పెన్సిళ్లు ఇతర స్టేషనరీ వస్తువులను అందజేశారు. నేటి బాలలే రేపటి పౌరులు అని గుర్తుంచుకోవాలన్నారు. కార్యక్రమంలో మైదుకూరు డీఎస్పీ వంశీధర్‌గౌడ్, మైదుకూరు అర్బన్, రూరల్ సీఐలు, బీవీ చలపతి, నరేంద్రరెడ్డి, మైదుకూరు ఎస్సై గణ మద్ది లేటి, దువ్వూరు ఎస్సై రాజు, ఖాజీపేట ఎస్సై కుళ్లాయప్ప, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

వ్యక్తి మృతదేహం గుర్తింపు

సుండుపల్లి, అక్టోబర్ 11ప్రభాతవార్త:

మండల పరిధిలోని పాలిమేరపల్లె పంచాయతీ ఏనుగొండ్లవాండ్ల పల్లెకు సమీపంలోని బావి వద్ద పొదలలో ఒక మృతదేహాన్ని పోలీసులు మంగళవారం గుర్తించారు. యర్రగుట్ట హరిజనవాడకు చెందిన వెంకటరమణ (48)అనే వ్యక్తి కనిపించడం లేదని అతనికుటుంబ సభ్యులు గత నెలలో పోలీసులకు ఫిర్యాదు చేయడంతో మిస్సింగ్ కేసు నమోదు చేశారు. అయితే మంగళవారం గుర్తించిన మృతదేహం అదృశ్యమైన వెంకటరమణదిగా గుర్తించి ఎస్ఐ రామకృష్ణ అక్కడికే వైద్యులను పిలిపించి పోస్టుమార్టం నిర్వహించి మృతదేహాన్ని బంధువులకు అప్పగించారు.

చెకుముకి సైన్స్ సంబరాలను విజయవంతం చేయండి

కడప ఏడురోడ్లు, అక్టోబరు 11, ప్రభాతవార్త:

జన విజ్ఞాన వేదిక నిర్వహిస్తున్న చెకుముకి సైన్స్ సంబరాల కరపత్రాల ఆవిష్కరణ సందర్భంగా ఆర్‌జేడీ కృష్ణారెడ్డి మాట్లాడుతూ చెకుముకి సైన్స్ సంబరాలను ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, కరస్పాం డెంట్‌లు మరియు ఉపాధ్యాయులు సహకరించాలని కోరారు. సర్వశిక్ష అభియాన్ సహకారంతో రాష్ట్ర వ్యాప్తంగా లక్షల మంది విద్యార్థులు పాల్గొంటున్నారన్నారు. విద్యార్థుల్లో సైన్స్ పట్ల అభిరుచి పెంపొందించే విధంగా రూపొందించిన చెకుముకి సంబరాలను సమగ్ర శిక్ష అభియాన్ కూడా చేయూతనిచ్చి ప్రోత్సహిస్తోందన్నారు. రాష్ట్ర అధ్యక్షులు రాజశేఖర్ రాహుల్ మాట్లాడుతూ 8, 9, 10 తరగతుల విద్యార్థులందరూ పాఠశాల స్థాయిలో పాల్గొంటటారని వారిలో ప్రతి తరగతిలో మొదటి స్థానం పొందిన వారు పాఠశాల జట్టుగా ఏర్పడి మండల స్థాయి నుంచి పై స్థాయి సంబరాలలో పాల్గొంటున్నారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లు, జిల్లా ఉపాధ్యక్షులు దేవదత్తం, వెంకట సుబ్బయ్య, సునాత, వెంకటరామరాజు, సరస్వతి, మమత, కన్వీనర్ పద్మావతి, కడప నగరం కామేశ్వరమ్మ, రాయల్ కరీముల్లా, మధుసూదన్, నరసింహారెడ్డి, కమలాపురం, కిరణ్‌కుమార్ పాల్గొన్నారు.

కవయిత్రి మొల్ల సాహితీపీఠం కార్యవర్గం ఎన్నిక

బద్వేలు, అక్టోబరు 11 ప్రభాతవార్త :

మహా కవయిత్రి మొల్ల సాహితీ పీఠం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నట్లు వ్యవస్థాపక అధ్యక్షులు గానుగపెంట హనుమంతరావు, ప్రధాన కార్యదర్శి జి.వి.మనోజ్ కుమార్ పేర్కొన్నారు. మంగళవారం కార్యాలయంలో జరిగిన కార్య వర్గ సమావేశంలో మహిళా కార్యదర్శిగా కొండూరు స్వర్ణలత, కార్యదర్శిగా కళకం జేరి గణేష్, ఉపాధ్యక్షులుగా రాఘవరాజు పట్టాభిరామరాజు, ప్రచార కార్యదర్శు లుగా బాలరాజు, మోహనవర్మలను ఎన్నుకోవడం జరిగింది. భవిష్యత్తులో కవ యిత్రి మొల్ల పై ప్రచారం చేయడమేగాక వారి అభివృద్ధికి పాటుపడేందుకు కృషి చేస్తామని ఎన్నికైన సభ్యులు తెలిపారు.

నేడే మండల సర్వ సభ్య సమావేశం

రామాపురం, అక్టోబర్ 11, ప్రభాతవార్త

మండల సర్వసభ్య సమావేశం బుదవారం స్థానిక ఎంపిడివో సభాభవనంలో ఎంపిపి విజయలక్ష్మి అధ్యక్షతన నిర్వహిస్తున్నట్లు ఎంపిడివో హైదర్‌వలి తెలిపారు. ఈ సమావేశానికి ఉపాధి, విద్య, వైద్య, నాడు నేడు, హౌసింగ్, వ్యవసాయం, పంచాయతీరాజ్, పశుసంవర్ధక శాఖ, వెలుగు, రెవెన్యూ, విద్యుత్, వ్యవసాయం, తదితర శాఖలకై సమావేశంలో చర్చించి అధ్యక్షులు ప్రవేశపెట్టే తీర్మానాలపై చర్చించడం జరుగుతుందన్నారు. ఈ సమావేశానికి సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, ప్రజాప్రతినిదులు, కో ఆప్సన్ సభ్యులు, మండల స్థాయి అధికారులు హాజరుకావాలన్నారు.

నగదు చోరీ కేసులో నిందుతుడు అరెస్ట్

రామాపురం.అక్టోబర్ 11 ప్రభాతవార్త

మండలపరిధిలోని ఎస్‌బిఐ బ్యాంక్‌లో ఓ వృద్దుడు బ్యాంక్‌లో నగదును తెచ్చుకుంటూ ఉండగా గుర్తు తెలియని వ్యక్తి నగిరికి చెందిన కిరణ్ అనే వ్యక్తి జనవరి 20వ తేదీన కౌంటింగ్ చేయిస్తానని డబ్బులు తీసుకుని వారికి 24వేల 500 రూపాయలు ఇచ్చి డ్రా చేసిన దానిలో డబ్బులు తక్కువ ఉన్నాయని చెప్పి మిగిలిన డబ్బులు తనవద్ద ఉంచుకుని పారిపోయాడని దీనికి సంబందించి మంగళవారం అతనిని అరెస్ట్ చేసి అతని దగ్గర నుంచి 25 వేల 500 పూపాయలు స్వాదీనం చేసుకుని వ్యక్తి తో పాటు నగదును మంగళవారం లక్కిరెడ్డిపల్లె కోర్టులో హాజరుపర్చినట్లు ఎస్ఐ జయరాములు తెలిపారు.

మానవతా సంస్థకు రూ. 50వేలు విరాళం

రాయచోటి టౌన్.అక్టోబర్ 11 ప్రభాతవార్త

రాయచోటి పట్టణంలోని మానవతా సంస్థకు ప్రముఖ పారిశ్రామిక వేత్త సిమెంట్‌బాబు 50 వేల రూపాయల నగదును ఆ సంస్థ ఛైర్మన్ అరమాటి శివగంగిరెడ్డి, జిల్లా కార్యదర్శి వెంకటరామిరెడ్డిలకు మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా సిమెంట్ బాబు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు సేవాభావం కలిగి సమాజ సేవకు పాటుపడాలన్నారు. సుండుపల్లె రోడ్డులోని తన దుకాణంలో మానవతా స్వచ్ఛంద సంస్థ ఛైర్మన్ శివగంగిరెడ్డి, వెంకటరామిరెడ్డిలకు నగదు అందజేశారు. ఈ సంస్థ ద్వారా అనారోగ్యంగా ఉన్న వారు కోరుకున్న వివిధ ప్రాంతాల ఆసుపత్రులకు ఆంబు లెన్స్ ద్వారా చేర్చడం జరుగుతుందన్నారు. ఒక నెలలో ఇద్దరు ఉత్తమ రైతులను సన్మానించడంతో పాటు సంస్థ తరుపున ఒక్కొక్కరికి 5016 రూపాయలు నగదు అందజేయడం చాలా హర్షించదగ్గ విషయమన్నారు. మరొక నెలలో ప్రతిభావంతులును గుర్తించి వారికి కూడా సన్మానం, నగదు అందజేయడం చాలా హర్షించదగ్గ విషయమన్నారు. ఇవన్నీ సేవలు చేస్తున్న మానవతా స్వచ్ఛంద సంస్థ మరెన్నో సే వలు కొనసాగించేందుకు తమవంతు సాయంగా 50వేల రూపాయల నగదును అందజేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా మానవతా సంస్థ చేస్తున్న సేవలను గుర్తించి ప్రముఖ పారిశ్రామికవేత్త నగదును అందజేయ డం చాలా హర్షించదగ్గ విషయమన్నారు.

గురివిరెడ్డి కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే పరామర్శ

రాయచోటి టౌన్, అక్టోబర్ 11ప్రభాతవార్త:

రాయచోటి పట్టణం అబ్బవరం పంచా యతీ కుమ్మరపల్లికి చెందిన గురివిరెడ్డి ఇటీవల మరణించడంతో వారి కుటుంబాన్ని మంగళవారం మాజీ ఎమ్మెల్యే రమేష్‌కుమార్‌రెడ్డి పరామర్శించారు. ఆయన కుమారుడు మాజీ డీలర్ వెంకటరామిరెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన మరణానికి గల కారణాలు కుటుంబ, కుటుంబం యొక్క స్థితిగతులు, ఆర్థిక పరిస్థితులు అడిగి తెలుసుకున్నారు. రమేష్‌కుమార్‌రెడ్డి వెంట తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

బిసి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా చెన్నూరు రామాంజులు

గాలివీడు, అక్టోబర్ 11ప్రభాతవార్త:

బిసి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా చెన్నూరు రామాంజులు, అన్న మయ్య జిల్లా అధికార ప్రతినిధిగా ఆవుల కుంట శ్రీకాంత్‌లను ఎంపిక చేసినట్లు వారు తెలిపారు. మంగళవారం హైదరాబాద్‌లో జాతీయ బిసి సంఘం అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణయ్య, ఆంధ్రప్రదేశ్ బిసి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ మారేష్‌ల చేతుల మీదుగా నియామక పత్రాలను అందజేశారు. అన్నమయ్య జిల్లా గాలివీడు మండలానికి చెందిన చెన్నూరు రామాంజులు, ఆవులకుంట శ్రీకాంత్‌లను జిల్లా, రాష్ట్ర స్థాయి బిసి పదవులను కట్టబెట్టడంతో వారు బిసిల అభ్యున్నతికి శక్తివంచన లేకుండా కృషి చేస్తామన్నారు. తమ ఎన్నికకు సహకరించిన రాష్ట్ర బిసి నాయకులకు అన్నమయ్య జిల్లా బిసి అధ్యక్షుడు సి. మల్లికార్జున ధన్యవాదాలు తెలిపారు.

25 హెచ్‌డి మద్యం బాటిళ్లు స్వాధీనం...వ్యక్తి అరెస్ట్

రామాపురం, అక్టోబర్ 11ప్రభాతవార్త:

మండల కేంద్రమైన రామాపురం వైన్‌షాపు వద్ద మంగళవారం గంగనీరుకు చరెందిన దేరంగుల మారయ్య తను అక్రమంగా తీసుకొని పొతున్న 25 హెచ్‌డి మద్యం బాటళ్లను స్వాధీనపరుచుకొని, వ్యక్తిని అరెస్ట్ చేసినట్లు రామాపురం ఎస్ఐ జయరాములు తెలిపారు.

12వ వార్డులో సమస్యల పరిష్కారమే లక్ష్యం

మున్సిపల్ వైస్‌ఛైర్మన్ ఆయిల్‌మిల్‌ఖాజా

ప్రొద్దుటూరు అక్టోబర్ 11, ప్రభాతవార్త

ప్రొద్దుటూరు పురపాలక సంఘం పరిధిలోని 12వ వార్డులో ప్రజా సమస్యలను తెలుసుకొని వాటిని పరిష్కారమే తన లక్ష్యమని మున్సిపల్ వైస్ ఛైర్మన్ ఆయిల్ మిల్ ఖాజ పేర్కొన్నారు. మంగళ వారం వైయస్సార్‌సిపి నాయకులు కార్యకర్తలతో కలసి వార్డులో మార్నింగ్ వాక్ చేపట్టారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటికి తిరిగి ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అర్హత కలిగివున్న ప్రతి

రైతు భరోసా కేంద్రం తనిఖీ

అట్లూరు, అక్టోబరు 11 ప్రభాతవార్త :

మండలంలోని ముత్తుకూరు రైతు భరోసా కేంద్రాన్ని జిల్లా వ్యవసాయ అధికారి నాగేశ్వరరావు ఆకస్మికంగా తనిఖీ చేశారు. రైతు భరోసా కేంద్రం (ఆర్బీకే) లోని రికార్డులను పరిశీలించి పంటలను ఇ-కేవైసీ నమోదు చేసుకున్న రైతుల జాబితాను పరిశీలించారు. రైతుల ఇ-కేవైసీ జరుగుతున్న విధానాన్ని, అలాగే పంట నమోదు చేసుకున్న ప్రతి రైతు కూడా ఇ-కేవైసీ తప్పనిసరిగా చేయించుకోవాలని, లేని యెడల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలకు అనర్హులవుతారని తెలిపారు. ప్రతి రైతు తప్పనిసరిగా ఇ-కేవైసీ చేయించుకోవడం ద్వారా పంటల భీమా, పంట నష్ట పరిహారం, మద్దతు ధరకు పంట కొనుగోలు, సున్నా వడ్డీ, పంట రుణాలు, వైఎస్సార్ రైతు భరోసా, పిఎం కిసాన్ తదితర పథకాలు రైతులు పొందుతారని తెలిపారు.కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి రామకృష్ణయ్య, నందు, పోచంరెడ్డి, రైతు భరోసా అధికారి సునీత మరియు రైతులు పాల్గొన్నారు.

స్థలాలు కోల్పోయిన వారి పేర్లను సేకరించండి

లక్కిరెడ్డిపల్లె, అక్టోబరు 11, ప్రభాతవార్త:

రాయచోటి-వేంపల్లె జాతీయ రహదారికి ఇళ్లు కోల్పోతున్న వారి వివరాలు సేకరించాలని అన్నమయ్య జిల్లా జేసీ తమీం అన్సారియా పేర్కొన్నారు. మంగళవారం లక్కిరెడ్డిపల్లెలోని జాతీయ రహదారికి ఇళ్లు చెట్లు, స్థలాలను ఆమె పరిశీలించారు. రోడ్డుకు ఇరువైపులా ఉన్న ఇల్లను చూసి ఎంత స్థలం నష్టపోతున్నారో వారి వివరాలు 15 రోజుల్లోపు సేకరించాలన్నారు. అలాగే రీ సర్వే పనులు వేగవంతం చేయాలని రైతులను ఇబ్బందులు పెట్టకుండా భూములు సర్వేలు నిష్పక్షపాతంగా చేయాలన్నారు. జగనన్న ఇంటి స్థలాలకు ఈకేవైసీ కచ్చితంగా సకాలంలో చేయించాలన్నారు. ఓటరు నమోదుకు ఆధార్ లింకు పనులు కూడా వేగవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దారు నాగప్రసన్న లక్ష్మీ, ఆర్ఐ సమ్మత్‌ఖాన్, జాతీయ రహదారి ఇంజినీరు రఘునాథ్, మండల సర్వేయర్ బాబా కరీముల్లా, వీఆర్వోలు శంకరయ్య, బాషావలీ, సిబ్బంది పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో మహిళ మృతి

లక్కిరెడ్డిపల్లె, అక్టోబరు 11, ప్రభాతవార్త:

మండలంలోని దక్షిణ మేటి హరిజనవాడకు చెందిన తెల్లగాల్ల అంజనమ్మ(48) మహిళ మంగళవారం విద్యుదాగాతానికి గురై మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. పోలీసుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. మృతురాలు అంజనమ్మ ఈ రబీ సీజన్‌లో వేరుశనగ పంట వేసి పంట కోసి ఇంటికి తీసుకురావాల్సిన తరుణంలో బావి దగ్గర మోటారు పెట్టె దగ్గరకు వెళ్తుండగా తీగలు కాలికి తగులుకొని అక్కడే కుప్పకూలి పోయింది. గమనించిన బంధువులు హుటాహుటిన లక్కిరెడ్డిపల్లెలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అప్పటికే అంజనమ్మ మృతి చెందినట్లు డాక్టర్లు నిర్ధారించారని బంధువులు తెలిపారు. శవ పరీక్ష నిర్వహించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. కుటుంబ సభ్యులు వీధిన పడాల్సి వచ్చిందని దళిత మహిళ కుటుంబాన్ని ఆదుకోవాలని కుటుంబ సభ్యులు కోరుతున్నారు.

ఆడపిల్లలు అన్నిరంగాల్లో రాణించాలి

వేంపల్లె, అక్టోబరు 11, ప్రభాతవార్త :

ఆడపిల్లలు అందిన అవకాశాలను సద్వినియోగం చేసుకుంటూ అన్ని రంగాల్లో రాణించాలని వైఎస్ఆర్ వివేకానంద ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సి.యోగాంజనేయులు అన్నారు. మంగళవారం స్థానిక ఆ కళాశాల ఆవరణలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ ఓబుళరెడ్డి ఆధ్వర్యంలో అంతర్జాతీయ బాలికల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాలికల విలువ చాలా ఉన్నతమైందన్నారు. ఆడపిల్లల హక్కులను కాపాడేందుకు స్వావలంబన దిశగా ఐరాసా అక్టోబరు 11న అంతర్జాతీయ బాలికల దినోత్సవంగా ప్రకటించిందని తెలిపారు. మహిళా ఎంపవర్‌మెంట్ అధ్యక్షురాలు నాగలక్ష్మి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ ఓబుళరెడ్డి లు మాట్లాడుతూ బాలికలు, మహిళలు తమ విలువలను గుర్తించి మెలిగినప్పుడే భావి తరాలకు కావల్సిన సంపాదన, సంస్కృతిని అందించే వారుగా ఉంటారని తెలిపారు.కార్యక్రమంలో అధ్యాపకులు సునీత, కల్యాణి, అస్మా, విద్యార్థినులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఆటోలో పోగొట్టుకున్న బంగారు నగలు

కొద్ది నిమిషాల్లోనే చేదించిన పోలీసులు : నగలు అందజేసిన సీఐ

బద్వేలు, అక్టోబరు 11 ప్రభాతవార్త :

పట్టణంలోని సుందరయ్య కాలనీకి చెందిన ఖాజీబీ అనే మహిళ సోమవారం ఆటోలో ఆ సుపత్రికి వెళ్ళింది. అదే సమయంలో చేతిలో ఉన్న బంగారు ఆభరణం ఆటోలో పోగొట్టుకుంది. వెంటనే పోలీసులకు ఖాజీబీ ఫిర్యాదు చేయడంతో సీఐ వెంకటేశ్వర్లు రాత్రి విధుల్లో ఉన్న హెడ్ కానిస్టేబుల్ పుల్లయ్య, కానిస్టేబుల్ ఓబులేసు, రామకృష్ణలకు సమాచారం తెలియజేసిన కొద్ది సమయంలోనే పోలీసులు ఛేదించారు. ఈ సందర్భంగా సీఐ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఖాజీబీ అనే మహిళ ఆటోలో 40 గ్రాముల బంగారు చైను, ఒక జత కమ్మలు పోయినట్లు ఫిర్యాదు చేయగా కొద్ది నిమిషాల్లో ఛేదించడం జరిగిందని, ఈ బంగారు వస్తువును ఖాజాబీకి అందజేయడం జరిగిందని డిఎస్పీ వంశీధర్ గౌడ్ అభినందించినట్లు తెలిపారు.

కుటుంబ పెద్ద కువైట్‌లో మృతి

అనాధలైన కుటుంబ సభ్యులు : దాతలు ఆదుకోవాలని అభ్యర్థన

చిట్వేలి, అక్టోబరు 11 ప్రభాతవార్త

కుటుంబ పోషణ కోసం గల్ఫ్‌దేశమైన కువైట్‌కి వెళ్లిన కుటుంబ పెద్ద మృతి చెందడంతో కుటుంబ సభ్యులు అనాధలుగా మారారు. చిట్వేలి మండల పరిధిలని ఎం.రాచపల్లె గ్రామానికి చెందిన చక్రవర్తుల యానాదిరాజు(46) ఉపాది నిమిత్తం కువైట్‌కి వెళ్లగా అనారోగ్యంతో వారం రోజుల క్రితం మృతిచెందాడని, స్వదేశానికి రావడానికి అకామా ఇబ్బందులు ఉండడం వల్ల ఇంకా ఒకటి రెండు రోజులు పడుతుందని, నిరుపేదలైన తమ కుటుంబాన్ని మనసున్న దాతలు ఆదుకోవాలని కుటుంబ సభ్యులు బోరున విలపిస్తున్నారు. భార్య, కుమారుడు, ఇద్దరు కుమార్తెలు వృద్ధురాలైన తల్లి యానాదిరాజు మరణంతో అనాథలుగా మారారు. దాతలు ఆర్థికసాయం చేసి ఆదుకోవాలని కుటుంబ సభ్యులు కోరారు.

నేటి నుంచి అడ్మిషన్ల ప్రక్రియ

వేంపల్లె, అక్టోబరు 11, ప్రభాతవార్త :

ఆర్జీయూకేటీ పరిధిలోని ఇడుపులపాయ ఆర్‌కె వ్యాలీ ట్రిపుల్‌ఐటీలో ఈ విద్యా సంవత్సరానికి సంబంధించి అడ్మిషన్ల ప్రక్రియ బుధవారం నుంచి ప్రారంభమై ఈనెల 15వ తేదీ వరకు నిర్వహించనున్నట్లు డైరెక్టరు కసిరెడ్డి సంధ్యారాణి తెలిపారు. మంగళవారం ఆమె మాట్లాడుతూ ఎంపికైన విద్యార్థులు కాల్‌లెటర్‌తో పాటు ఒరిజినల్, జిరాక్సు సర్టిఫికెట్లు, ఫోటోలు, ఫీజుతో ఆయా రోజుల్లో కౌన్సిలింగ్‌కు హాజరు కావాలని ఆమె తెలిపారు. ఆర్‌కె వ్యాలీ ట్రిపుల్‌ఐటీలోని సెంట్రల్ లైబ్రరీ నందు కౌన్సెలింగ్‌కు హాజరు కావాలని ఆమె చెప్పారు.

లింగ నిర్ధారణ చట్టరీత్యా నేరం

– డిప్యూటి డిఎంహెచ్‌వో డా॥ చంద్రహాసన్ రెడ్డి

బద్వేలు రూరల్, అక్టోబరు 11 ప్రభాతవార్త :

లింగ నిర్ధారణ చట్ట రీత్యా నేరం అని, లింగ నిర్ధారణకు పాల్పడినా, ప్రోత్సహించినా జరిమానాతో పాటు చట్ట పరమైన చర్యలు తీసుకోవడంతో పాటు జైలు శిక్ష విధించడం జరుగుతుందని డిప్యూటీ డిఎహెచ్‌వో డా॥ చంద్రహాసన్ రెడ్డి అన్నారు. మంగళవారం స్థానికంగా పలు స్కానింగ్ సెంటర్లను పరిశీలించి, నిర్వాహకులకు పిసిపిఎన్‌డిటి యాక్ట్ పై పలు సూచనలు తెలియజేశారు. ఆడ, మగ ఇద్దరూ సమానమేనని, లింగ వివక్ష సమాజంలో ఉండకూడదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ వెంగయ్య, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

భూముల రీ సర్వే విజయవంతం చేయాలి

దువ్వూరు, అక్టోబరు 11, ప్రభాతవార్త:

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూ రీ సర్వే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ సర్వేయర్ గురివిరెడ్డి, హరిలు అన్నారు. మంగళవారం తెలుగు గంగ కార్యాలయంలో సర్వేయర్లతో భూముల రీ సర్వేపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మొదటి సారిగా రామచంద్రాపురం గ్రామంలో సర్వే చేపట్టామని, 2వ సారి నీలాపురం, మదిరేపల్లె గ్రామాల్లో చేపట్టేందుకు సిద్ధంగా ఉండాలన్నారు భూమల రీ సర్వేతో అనేక సమస్యలు పరిష్కారం అవుతాయని కావునా చిత్తశుద్ధితో కార్యక్రమాన్ని నిర్వహించాలన్నారు. సర్వే చేసిన తరువాత రైతులకు భూ సర్వే పూర్తయిన తరువాత భూమికి సంబంధించిన ప్రత్యేక సంఖ్యతో పాసుపుస్తకం ఇస్తారన్నారు. ఈ సమీక్షలో సర్వేయర్ పద్మావతి, గ్రామ సచివాలయ సర్వేయర్లు పాల్గొన్నారు.

పండిట్ నెహ్రూపై మోదీ విమర్శలు గర్హనీయం

వేంపల్లె, అక్టోబరు 11, ప్రభాతవార్త :

భారత తొలి ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూపై నరేంద్రమోదీ విమర్శలు చేయడం గర్హనీయమని ఏపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ ఎన్.తులసిరెడ్డి అన్నారు. సంపన్న కుటుంబంలో పుట్టినప్పటికీ 9ఏళ్ల పాటు జైలుగోడల మధ్య దుర్భర జీవితాన్ని గడిపిన దేశభక్తి గల నాయకుడు నెహ్రూ అని ఆయన కొనియాడారు. స్వాతంత్ర్యం వచ్చే నాటికి విద్య, వైద్యం, వ్యవసాయ, తదితర రంగాల్లో దేశం వెనుకబడి ఉండేదన్నారు. మోదీ లాంటి వ్యక్తులు ప్రధానమంత్రి అయ్యారంటే అందుకు కారణంగా నెహ్రూ వేసిన ప్రజాస్వామ్య పునాది అన్నారు. నెహ్రూను మోదీ విమర్శించడం అంటే హనుమంతుని ముందు కుప్పిగంతులు వేయడమే అన్నారు. ఆకాశం మీద ఉమ్మి వేస్తే తిరిగి వేసిన వారి ముఖం మీదే పడుతుందన్న సత్యాన్ని మోదీ గ్రహిస్తే మంచిదని ఆయన హితవు పలికారు.

సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పని చేయండి

పులివెందుల రూరల్, అక్టోబరు 11, ప్రభాతవార్త :

ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేయాలని పులివెందుల మున్సిపల్ ఇన్‌ఛార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి సూచించారు. పులివెందులలోని గుంతబజారు, నారాయణ కాలేజి పరిసర ప్రాంతాల్లో మంగళవారం ఆయన కమీషనరు నరసింహారెడ్డి, అధికారులతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా ఉర్దూ స్కూల్ వద్ద ఉన్న వాటర్‌ప్లాంటు పక్కన ఉన్న స్థల సమస్యను అధికారులతో చర్చించి పరిష్కరించారు. అలాగే హిందూ శ్మశాన వాటిక వద్ద వర్షపునీరు వెళ్లే కాలువ పూడిక తీతకు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ డీఈ గుర్రప్పయాదవ్, శానిటరీ ఇన్‌స్పెక్టరు మురళీధర్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

లక్ష ఔషధ మొక్కలు పంపిణీ

రామాపురం.ప్రభాతవార్త 11

మండలానికి లక్ష ఔషధ మొక్కలు పంపిణీ చేసినట్లు జీవ వైవిధ్య కోఆర్డినేటర్ శ్రీనాథ రెడ్డి అన్నారు. మండలంలోని నల్లగుట్ట పంచాయతీ బి.రాచపల్లె కసిరెడ్డిగారి పల్లె సచివాలయంలో మంగళవారం పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని ఐదు గ్రామ పంచాయతీలను 15 పల్లెలకు గ్రామ సచివాలయాల ద్వారా దాన్మిమ్మ, బాదం, ఉసరి, కానుగ, వేప, తెల్లమద్ది, పారిజాతం, తులసి, గోరింట, మారేడు, అశోక, సీతాఫలం, జామ మొక్కలను ఉచితంగా పంపిణీ చేశారు. దేవాలయల్లో అంగన్‌వాడి పాఠశాలలు దేవాలయాలు జిల్లా పరిషత్ హై స్కూల్‌తో పాటు గడప గడపకు ఈ ఔషధ మొక్కలను పంపిణీ చేస్తున్నట్లు ఆయన తెలిపారు. రైతులు పొలాల గట్లు పైన నాటుకునేందుకు కూడా ఉచితంగా పంపిణీ చేస్తారన్నారు. ఈ కార్యాక్రమంలో పంచాయతీ కార్యదర్శి నాగమణి, విమల కుమారి, సర్పంచ్ రఘురామయ్య తదితరులు పాల్గొన్నారు.

లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపితే చర్యలు

వాహనాల తనిఖీలో ఎస్ఐ శ్రీకాంత్

బద్వేలు అర్బన్, అక్టోబరు 11 ప్రభాతవార్త :

వాహనదారులు డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపితే వారిపైన కఠిన చర్యలు తప్పవని అర్బన్ ఎస్ఐ శ్రీకాంత్ అన్నారు. మంగళవారం సాయంత్రం పట్టణంలోని నాలుగు రోడ్ల కూడలి,పలు చోట్ల వాహనాల తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్ఐ శ్రీకాంత్ మాట్లాడుతూ సీఐ వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు ప్రతి రోజూ వాహనాల తనిఖీ నిర్వహించడం జరుగుతుందన్నారు. వాహనదారులు తప్పనిసరిగా తమ వాహనానికి సంబంధించిన పత్రాలను సక్రమంగా ఉండేలా చూసుకోవాలన్నారు. సంబంధిత రికార్డులు సరిగా లేకపోతే అపరాద రుసుము చెల్లించవలసి ఉంటుందని వాహనదారులను హెచ్చరించారు. తల్లిదండ్రులు తమ మైనరు పిల్లలకు వాహనాలు ఇస్తే తనిఖీలో పట్టుబడితే తల్లిదండ్రులపై కేసు నమోదు చేయడం జరుగుతుందని, తల్లిదండ్రులు తమ పిల్లలకు వాహనాలు ఇవ్వరాదని సూచించారు.రోడ్లపైన ద్విచక్ర వాహనాలు, ఆటోలు, తోపుడుబండ్లు ఎక్కడపడితే అక్కడ నిలిపి ట్రాఫిక్ అంతరాయానికి కారణం కాకూడదని వాహనదారులకు హెచ్చరికలు జారీ చేశారు. దుకాణదారులు షాపుల ముందు వాహనాలు నిలపకుండా చూసుకోవాల్సిన బాధ్యత దుకాణ యజమానులపై ఉందన్నారు. డ్రైవింగ్ చేసే ప్రతి ఒక్కరూ మద్యం సేవించి, మొబైల్ మాట్లాడుతూ వాహనాలు నడపరాదని, అలా చేయడం వలన ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉందని సూచించారు. అనంతరం పలువురు వాహనదారులకు ట్రాఫిక్ నిబంధనలపై పలు రకాల సలహాలు, సూచనలు ఇచ్చారు. కార్యక్రమంలో పోలీసు సిబ్బంది శ్రీనివాసులురెడ్డి, గుర్రయ్య, ప్రకాష్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

రామ్‌నగర్ ఎస్‌టిల సమస్యలు పరిష్కరిస్తా

జడ్‌పి చైర్మన్ ఆకేపాటి అమర్‌నాథ్‌రెడ్డి

రాజంపేట అర్బన్, అక్టోబరు 11 ప్రభాతవార్త

రాజంపేట పట్టణం రామ్ నగర్ ఎస్‌టి కాలనిలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరిస్తామని జడ్‌పి చైర్మన్ ఆకేపాటి అమర్‌నాథ్‌రెడ్డి హామి ఇచ్చారు. మంగళవారం రామ్ నగర్ ఎస్‌టి కాలనిలో ఆయన పర్యటించారు. మౌళిక వసతులు కూడ లేవని ఎస్‌టిలు ఆకేపాటికి వివరించారు. కనీస సౌకర్యాలు లేక ఇబ్బందులు పడుతున్నామన్నారు. రోడ్లు, మంచినీటి సౌకర్యం, పింఛన్లు మంజూరు చేయాలని కోరారు. ఈ మేరకు జడ్‌పి చైర్మన్ మహిళలతో మాట్లాడారు. ఇంకా సమస్యలు ఏమున్నాయో చెప్పాలని కోరారు. అన్ని సమస్యలను పరిష్కరిస్తామని వారికి హామీ ఇచ్చారు. సమస్యల పరిష్కారానికి నిధులు కూడ మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. జడ్‌పి చైర్మన్ వెంట రాజంపేట మున్సిపల్ చైర్మన్ పోలా శ్రీనివాసులరెడ్డి, వైస్ చైర్మన్ మర్రి రవి, దాసరి పెంచలయ్య, కెఎంఎల్ నరసింహా పాల్గొన్నారు.

టిడిపి నాయకున్ని పరామర్శించిన తెదేపా యువనేత రితీష్ రెడ్డి

పోరుమామిళ్ళ రూరల్, అక్టోబర్ 11ప్రభాతవార్త:

పోరుమామిళ్ళ పట్టణానికి చెందిన మాజీ ఎంపిటిసి షరీఫ్ గత కొన్ని రోజులుగా ఆరోగ్యం సరిలేక హైదరాబాద్ హాస్పిటలో చికిత్స పొంది ఆయన స్వగృహానికి రావడం జరిగింది. విషయం తెలుసుకున్న బద్వేలు నియోజకవర్గం ఇన్‌ఛార్జ్, మాజీ ఎమ్మెల్యే విజయమ్మ తనయుడు యువనాయకుడు రితీష్‌రెడ్డి పరామర్శించి షరీఫ్ ఆరోగ్య స్థితిగతుల గురించి తెలుసుకోవడం జరిగింది. అదైర్య పడవద్దని తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని వారు తెలిపారు.కార్యక్రమంలో పోరుమామిళ్ళ మండల పార్టీ అధ్యక్షుడు నగిరి భైరప్రసాద్, మాజీ శ్రీశైలం బోర్డు మెంబర్ సీతవెంకటసుబ్బయ్య, టిడిపి నాయకులు కె.వి. సుబ్బారెడ్డి, కొంకుల రాంబాబు, టిడిపి పట్టణ అధ్యక్షుడు మస్తాన్ వలి, బంగారు గురివిరెడ్డి, బసిరెడ్డి రామసుబ్బారెడ్డి, విజయకుమార్ రెడ్డి, గోపారపు కేశవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తోపు గంగమ్మ ఆలయంలో ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి ప్రత్యేక పూజలు

రాయచోటి, అక్టోబర్ 11ప్రభాతవార్త:

రాయచోటి పట్టణం పాత రాయచోటిలోని తోపు గంగమ్మ (విజయ చాముండేశ్వరి ఆలయంలో ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి ప్రత్యేక పూజలు గావించారు. ఆలయానికి విచ్చేసిన శ్రీకాంత్‌రెడ్డికి ఆలయ నిర్వాహకులు ఘనంగా స్వాగతం పలికి ఆయన చేత పూజా కార్యక్రమాలు నిర్వహింపచేసి తీర్థప్రసాదాలు అందజేసి దుశ్శాలువతో సత్కరించారు. ఆలయ రహదారిలో స్ట్రీట్ లైట్లు, ప్రహారిగోడ నిర్మాణం తదితర సౌకర్యాల కల్పనకు కృషి చేస్తానని శ్రీకాంత్‌రెడ్డి తెలిపారు.కార్యక్రమంలో మున్సిఫల్ ఫయాజ్‌బాషా, ఆసీఫ్ అలీఖాన్, వాల్మీకి , గువ్వల బుజ్జిబాబు, అన్నయ్య, కొత్తిమీర ప్రసాద్, బిసిసెల్ విజయభాస్కర్, ఈశ్వరయ్య, నియోజకవర్గ బిసిసెల్ కన్వీనర్ నాగరాజు, అజ్మతుల్లా ఖాన్, విక్కీ, దేవేంద్ర పాల్గొన్నారు.

పంచాయతీల అభివృద్ధికి నిధులు కేటాయించాలి

కలెక్టర్‌కు వినతి చేసిన సర్పంచ్‌లు

రాయచోటి, అక్టోబర్ 11ప్రభాతవార్త:

గ్రామ పంచాయతీల అభివృద్ధికి 14వ. 15వ ఆర్థిక సంఘం నిధులు కేటాయింపును చేపట్టేలా చూడాలని అన్నమయ్య జిల్లా కలెక్టర్ గిరీషా పిఎస్‌ను సర్పంచ్‌లు కోరారు. మంగళవారం సాయంత్రం జిల్లాలోని సర్పంచ్‌లు రాయచోటి ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డితో కలిసి జిల్లా కలెక్టర్‌కు వినతి ఇచ్చారు. సర్పంచ్‌ల ఎన్నికల అనంతరం పంచాయతీల అభివృద్ధికి నిధులు కేటాయింపు లేదని తెలిపారు. తాము ఎన్నికైనప్పటి నుంచి 14వ ఆర్థిక సంఘం నుంచి ఒక్కమారు నిధులు వచ్చాయని, వాటిని విద్యుత్ బకాయిలకు జమ చేశారన్నారు. ఇకపై వచ్చే నిధులను విద్యుత్ బకాయిలకు కాకుండా నేరుగా పంచాయతీల అకౌంట్‌లో జమ చేస్తే గ్రామాల అభివృద్ధికి సహకరించిన వారవుతారని విన్నవించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి కలెక్టర్‌తో మాట్లాడుతూ పంచాయతీల అభివృద్ధికి నిధుల కేటాయింపుపై మీ ద్వారా ప్రభుత్వానికి నివేదికను అందజేయాలన్నారు. తాను కూడా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి నిధులను మంజూరు చేసే ప్రయత్నం చేస్తానని చెప్పారు. సర్పంచ్‌ల విన్నపంపై కలెక్టర్ సానుకూలంగా స్పందించారు. సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం లభించేలా చూస్తానని జిల్లా కలెక్టర్ హామీ ఇచ్చారు.కార్యక్రమంలో డిసిఎంఎస్ మాజీ చైర్మెన్ ఆవుల విష్ణువర్ధన్‌రెడ్డి, సర్పంచ్‌ల సంఘ జిల్లా అధ్యక్షుడు చిదంబర్ రెడ్డి, సర్పంచ్‌లు పెద్దు ఉమాపతిరెడ్డి, రఘునాథరెడ్డి, దండు నాగభూషణ్‌రెడ్డి, ముసల్‌రెడ్డి, వెంకట నారాయణరెడ్డి, వసంత శ్రీనివాసులు రెడ్డి, కాలాడి జనార్ధన్, ప్రభాకర్‌రెడ్డి, సిద్దక నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కంకర మిషన్‌లను క్వారీలను వడ్డెరులకే కేటాయించాలి

– ఎపి వడ్డెర విద్యావంతుల వేదిక డిమాండ్

రాయచోటి రూరల్, అక్టోబర్ 11ప్రభాతవార్త:

అన్నమయ్య జిల్లా వ్యాప్తంగా ఉన్న కంకర మిషన్లను క్వారీలను అన్నింటిని కూడా వర్డెరలకే కేటాయించాలని ఆంధ్రప్రదేశ్ వడ్డెర విద్యావంతుల వేదిక అన్నమయ్య జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. అన్నమయ్య జిల్లా వడ్డెర విద్యావంతుల వేదిక జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్ అధ్యక్షతన జిల్లా కార్యవర్గ సమావేశం మంగళవారం సాయంత్రం వారి కార్యాలయంలో జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర కో-కన్వీనర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ అన్నమయ్య జిల్లా వ్యాప్తంగా సుమారుగా 60 వరకు కంకర మిషన్లు వందల సంఖ్యలో క్వారీలు ఉన్నాయని అయితే ఇవన్నీ కూడా చట్ట ప్రకారం వడ్డెర్లకే కేటాయించవలసి ఉండగా ఉన్నత వర్గాలు దక్కించుకొని వడ్డెరలను కూలీలుగా మార్చివేశారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై ప్రభత్వం దృష్టి సారించి ఉన్నత వర్గాల నుండి క్వారీలను కంకర మిషన్లను తప్పించి అవి వడ్డెర్లకే కేటాయించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అన్నమయ్య జిల్లా వడ్డెర విద్యావంతుల వేదిక ప్రధాన కార్యదర్శి మారుతి శంకర్, గౌరవాధ్యక్షులు రామారావు, జిల్లా కమిటీ సభ్యులు కుంచపు రెడ్డెయ్య, చల్లా రెడ్డెయ్య, విజయనగరం రామకృష్ణ, బత్తల రమణ, కోటకొండ రవిశంకర్, వల్లెపు శ్రీరాములు, సాంబశివ, మల్లికార్జున, ఆవలకుంట రవిఫీట్ల, వెంకటరమణ, వల్లెపు ప్రసాద్, వల్లెపు నాగార్జున, సర్పంచ్ వాసు సలహాదారులు జయరాం తదితరులు పాల్గొన్నారు.

ఫ్యాక్టరీలలో జరిగే ప్రమాదాలపై తనిఖీలు చేపట్టాలి : కలెక్టర్

రాయచోటి, అక్టోబర్ 11ప్రభాతవార్త:

అన్నమయ్య జిల్లాలో ఉన్న వివిధ ఫ్యాక్టరీలలో భద్రత, పర్యావరణ సంబంధిత విషయాలపై జివోనెం.79 ప్రకారం డిఎల్‌సి కమిటీ సభ్యులు తనిఖీలు నిర్వహించి తగిన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ గిరీషా పిఎస్ డిఎల్‌సి సభ్యులకు సూచించారు. మంగళవారం జిల్లా కలెక్టర్ తన చాంబర్‌లో డిఎల్‌సి కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మొదటి విడతగా అన్నమయ్య జిల్లాలో తరచూ ప్రమాదాలు జరిగే ఫ్యాక్టరీలను, రెడ్ కేటగిరి ఫ్యాక్టరీలను డిఎల్‌సి సభ్యులు ఈనెల 29వ తేదీ లోపల తనిఖీలు నిర్వహించి తగిన నివేదికను 29వ తేదీన జరగబోయే తదుపరి మీటింగ్‌లో సమర్పించాలని ఆదేశించారు. 30 రోజులులోగా తనిఖీ నివేదికకు స్పందించని ఫ్యాక్టరీల యాజమాన్యంపై చట్టపరమైన చర్యలు తీసుకోవలసిందిగా ఆదేశించారు. ఈ మొదటి దశలో తనిఖీ చేయబడే 16 ఫ్యాక్టరీలు జిల్లాలో ముఖ్యంగా కొత్తకోట, మదనపల్లి, రామసముద్రం, పిటిఎం, వాయల్పాడు, రైల్వేకోడూరు మండలాలలో ఉన్నాయన్నారు. ఈ జిల్లా స్థాయి కమిటీలో ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఈఈ, డిప్యూటి లేబర్ ఆఫ్ కమిషనర్, జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి, పరిశ్రమల శాఖ జిఎం సభ్యులుగా ఉంటారన్నారు. కమిటీ సభ్యులు నిబంధనల ప్రకారం జిల్లాలో ఉన్న వివిధ ఫ్యాక్టరీలలో భద్రత, పర్యావరణ సంబంధిత విషయాలపై తనిఖీలు నిర్వహించి తగిన చర్యలు చేపట్టాలన్నారు.

సమస్యల పరిష్కారం కోసం ధర్నా

బద్వేలు అర్బన్, అక్టోబరు 11 ప్రభాతవార్త :

ఎల్ఐసి ఏజెంట్ల సమస్యల పరిష్కారం కోసం మంగళవారం బద్వేలు పట్టణంలోని ఎల్ఐసి ఆఫీసు గేటు వద్ద ఏజెంట్స్ యూనియన్ నాయకులు చవ్వా వెంకటరామిరెడ్డి, వెంకటరెడ్డి, నాగరాజారావు, చెన్నయ్య, సుబ్బరాయుడు, రమణారెడ్డి, విజయ భాస్కర్, బచ్చు సురేష్ బాబు, వెంకటేశ్వర రాజు, సుబ్బారావుతో పాటు పలువురు ఏజెంట్ల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఎల్ఐసి ఏజెంట్స్ యూనియన్ జోనల్ ఎగ్జిక్యూటివ్ కమిటీ మె